# నీలగిరి వార్త

మన కోసం మన వార్త

03

ఆదివారం

04.01.2026


# అంబాల కొమురయ్య దశదిశ కర్మకు రాజకీయ నాయకుల ఘన నివాళులు

- ఇందిరానగర్ గ్రామంలో భక్తిశ్రద్ధలతో కార్యక్రమం నిర్వహణ

**ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి**

ఎల్కతుర్తి మండలం ఇందిరానగర్ గ్రామ సర్పంచ్ అంబాల రాజు తండ్రి గ్రామానికి చెందిన ప్రముఖుడు అంబాల కొమురయ్య పరమపదించిన నేపథ్యంలో నిర్వహించిన దశదిశ కర్మ కార్యక్రమం గ్రామంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగింది ఈ కార్యక్రమానికి ఎల్కతుర్తి బీజేపీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్ హాజరై కొమురయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు అనంతరం అంబాల రాజు కుటుంబ సభ్యులను పరామర్శించి ఈ అపార నష్టాన్ని భరించే మనోధైర్యాన్ని భగవంతుడు ప్రసాదించాలని ఆకాంక్షించారు అలాగే ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షుడు బొంకురి కార్తీక్ బీజేపీ మండల ఎస్సీ మోర్చా అధ్యక్షుడు చదిరం రాకేష్ బీజేపీ మండల సీనియర్ నాయకుడు ఎర్రోళ్ల రాజు ఈ కార్యక్రమంలో పాల్గొని అంబాల కొమురయ్య చేసిన సామాజిక సేవలను స్మరించుకున్నారు గ్రామ అభివృద్ధి ప్రజా సంక్షేమంలో ఆయన పాత్ర ఎనలేనిదని నాయకులు కొనియాడారు ఈ దశదిశ కర్మ కార్యక్రమానికి గ్రామ పెద్దలు ప్రజాప్రతినిధులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు కార్యకర్తలు బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో హాజరై కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు కార్యక్రమం ప్రశాంతంగా క్రమబద్ధంగా ముగిసింది.



# జిలుగుల గ్రామంలో మహిళ సంఘాల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

- ప్రథమ బహుమతి వరలక్ష్మి గ్రామక్య సంఘానికి చెందిన
- పెద్ది రజిని శ్రీరామోజు జ్యోతి

**ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం జిలుగుల గ్రామంలో తొలి మహిళా గ్రామ సర్పంచ్ ఘనబోయిన సృజన ఉప సర్పంచ్ పెద్ది శ్రీపాల్ రెడ్డి అధ్యక్షతన శనివారం జిలుగుల గ్రామపంచాయతీ ఆవరణంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో వరలక్ష్మి గ్రామక్య సంఘం అధ్యక్షురాలు ఎం. మంజుల, వివో ఏ. రావుల స్వరూప, మరియు మహాలక్ష్మి గ్రామక్య సంఘం అధ్యక్షురాలు కె. విమల, వివో ఏ. టి. స్వప్న మహిళ సంగం సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంత చేశారు. గ్రామ మహిళలు పెద్ద సంఖ్యలో ఆసక్తిగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జడ్పీ హెచ్ఎస్ పాఠశాల ప్రిన్సిపాల్ నరహరి రవీందర్ రెడ్డి పిఎస్ హెచ్ఎం జి. సునంద, కె. స్వప్న హాజరై మహిళలను ప్రోత్సహించారు. మహిళలంటేనే అన్ని రంగాల్లో ముందుంటారని ఈ సందర్భంగా తెలిపారు. ముగ్గుల పోటీల్లో ప్రథమ బహుమతి గెలుపొందిన వరలక్ష్మి గ్రామక్య సంఘానికి చెందిన పెద్ది రజిని, శ్రీరామోజు జ్యోతి, ద్వితీయ బహుమతి గెలుపొందిన మహాలక్ష్మి గ్రామైక్య సంఘానికి చెందిన మిరియాల నిర్మల, ఆరేపల్లి రమ్య సమైక్య సంఘాల సభ్యురాళ్లకు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కారోబార్ ఎండి హైమద్ పాషా,గ్రామ మహిళలు సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# గెజిటెడ్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో ఏనుగుల సత్యనారాయణకు ఘన సన్మానం

- రాష్ట్ర కార్యదర్శి పదవి విరమణ వేడుకల్లో పాల్గొన్న జిల్లా అధ్యక్షుడు తూము రవీందర్ పటేల్

**నిలగిరి వార్త, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి: జనవరి 03 :**

పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు తూము రవీందర్ పటేల్ ఆధ్వర్యంలో తెలంగాణ గెజిటెడ్ అధికారుల కేంద్ర సంఘం రాష్ట్ర కార్యదర్శిగా సేవలందించి పదవి విరమణ చేసిన ఏనుగుల సత్యనారాయణకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు తూము రవీందర్ పటేల్, జిల్లా కార్యదర్శి శ్రీ లెంకల బ్రహ్మానంద రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు కలిసి ఏనుగుల సత్యనారాయణను గజమాలతో సత్కరించి ఆయన సేవలను కొనియా డారు. అదేవిధంగా, నూతనంగా తెలంగాణ గెజిటెడ్ అధికారుల కేంద్ర సంఘం రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన బి. శ్యామ్‌ను కూడా సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మరియు కార్యవర్గ సభ్యులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొని సంఘ ఐక్యతను చాటారు.





# వలస కూలీల చట్టాలు సరే న్యాయం ఏది?








**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

పత్తిని కొనుగోలు చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సగటు ధర 7350 నుండి 8100 రూపాయలు క్వింటాల్ కి చెల్లిస్తుంది. పత్తి కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు రాత్రి పగలు అంటూ తేడ లేకుండా పడిగాపులు కాయడం ప్రజాప్రతినిధులు జిల్లా కలెక్టర్ వరకు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయడం కనిపిస్తుంది. పత్తి కొనుగోలు సమయంలో పొంగే పాలల నిండు పత్తితో ఉన్న చిన్న వాహనాల నుండి మొదలు పెద్ద పెద్ద వాహనాలతో రోడ్లు, రహదారులు నిండిపోయిన సందర్భాలు చూస్తున్నాం. అప్పో సప్పో చేసి పంట పండించిన రైతులకు ఆదాయం వచ్చే పత్తి వెనుక ఆ పత్తిని తెంపే చేతుల కష్టం గురించి తెలిసిన వారు అతి స్వల్పంగా ఉంటారు. కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా నుండి ఖమ్మం, కొత్తగూడెం భద్రాచలం వరకు పత్తి తెంపేందుకు మహారాష్ట్ర, రాజస్థాన్ రాష్ట్రాల నుండి వలస కూలీలు వస్తున్నారు. కేవలం ఒక మంచిర్యాల జిల్లాలోకి నాలుగు రైళ్ల మంది వలస కూలీలు వచ్చారంటే అర్థం చేసుకోవచ్చు పత్తి కోతతో వారికి ఏ మేరకు పని దొరుకుతుందో. అత్యంత సామాన్య, నిరుపేద వలస కూలీలకు తీరని అన్యా యం చేస్తున్న ఘటనలు మంచిర్యాల జిల్లాలో కనిపిస్తున్నాయి. కేజీ పత్తి కోతకి 12 రూపాయల ఇచ్చే యజమాని లేదా గుత్తదారుడు పత్తి కోత అనంతరం డబ్బులు చెల్లించడంలో 8 రూపాయలకు కోత విధిస్తూ కూలీలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్న ఘటనలు నిత్యం కనిపిస్తున్నాయి. కూలీలను తెచ్చుకున్న రైతులు, గుత్తదారులు లేదా కూలీలతో రోజులు, నెలల పాటు పనులు చేయించుకుంటున్న ఇతరులు కూలీల కడుపు కొడుతున్న ఘటనలు ఉన్నాయి. వలస కూలీలకు తాత్కాలిక నివాసం కల్పించడం జరిగిందని, మంచి ఆహారం, బియ్యం, నిత్యావసర సరుకులు అందించినట్లు అనారోగ్యానికి గురైతే వైద్యం అందించినట్లు తాము ఎంతో గొప్ప సేవ చేసినట్లు చెప్పడం కనిపిస్తుంది వినిపిస్తుంది. ఆదేశాలకు కాగితాలకు మాత్రమే పరిమితం అయిన కేంద్ర మంత్రులు పర్యవేక్షణ లేని జిల్లా యంత్రాంగం కారణంగా పట్టించుకొని పోలీస్ శాఖ, కన్నెత్తి చూడని మండల శాఖ, రెవెన్యూశాఖ నిర్లక్ష్యంతో నిండా దోపిడీకి గురవుతున్నారు వలస కూలీలు. ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది వలస కార్మికులు లేదా కూలీలతో పనులు చేపించే సంస్థలు, కాంట్రాక్టర్లకు రిజిస్ట్రేషన్ లైసెన్స్ తప్పనిసరని చట్టం చెబుతున్న అవి అడిగే అధికారి లేడు. సమాన పనికి సమాన వేతనం, సెలవులు, పని గంటలు, ఇతర సౌకర్యాలు కల్పించడం, ప్రయాణ భత్యం, పూర్తి వివరాలతో కూడిన రిజిస్టర్లు ఉండాలి. వేతనాలు చెల్లించే సమయంలో కాంట్రాక్టర్ తరపున ఒక ప్రతినిధి హాజరై ధ్రువీకరించడం, కాంట్రాక్టర్ వేతనాలు చెల్లించడంలో విఫలమైతే యజమాని పై ఆ బాధ్యత ఉంటుందని పరిశుభ్రతతో కూడిన మంచి వసతి, ఆహారం, ఆరోగ్యానికి రక్షణ కల్పించాలని చట్టం చెబుతున్న చట్టాన్ని ఉల్లంఘించి దోపిడీకి పాల్పడుతున్న యజమానులకు లేదా కాంట్రాక్టర్లకు జైలు శిక్ష లేదా జరిమానా ఉంటుందని చెప్పే బాధ్యత అధికారులకు ఉన్న వారు మౌనంగా ఉండటం వలస కూలీలకు శాపంగా మారింది...

# మల్గి గ్రామంలో కంపెనీ ఏర్పాటు వద్దు

- పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణలో గ్రామస్తుల స్పష్టమైన నిరసన
- ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్‌కు వినతి పత్రం

**నీలగిరి వార్త నారాయణఖేడ్ జనవరి 3:**




సంగారెడ్డి జిల్లా, న్యాలకల్ మండలం మల్గి గ్రామంలో శనివారం నిర్వహించిన పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం ఉద్రిక్తంగా సాగింది. ఈ కార్యక్రమంలో ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ నవోదయ సిద్ధు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మల్గి గ్రామంలో కంపెనీ ఏర్పాటు చేయకూడదని కోరుతూ ఐఎన్‌హెచ్‌ఆర్‌పీసీ నాయకులకు వినతి పత్రం అందజేశారు. గ్రామంలో పరిశ్రమ ఏర్పాటు వల్ల పర్యావరణ కాలుష్యం పెరిగి ప్రజల ఆరోగ్యం, భూగర్భ జలాలు, వ్యవసాయం తీవ్రంగా నష్టపోతాయని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర చైర్మన్ నవోదయ సిద్ధు మాట్లాడుతూ, ప్రజల సమ్మతి లేకుండా కంపెనీలు ఏర్పాటు చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. పర్యావరణ పరిరక్షణ, ప్రజల జీవన హక్కుల రక్షణే ఐఎన్‌హెచ్‌ఆర్‌పీసీ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. మల్గి గ్రామ ప్రజల న్యాయమైన డిమాండ్‌కు సంస్థ పూర్తిస్థాయిలో మద్దతుగా నిలుస్తుందని తెలిపారు. రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ డిగ్గే బాబు మాట్లాడుతూ, గ్రామస్తుల అభిప్రాయాలను ప్రభుత్వం గౌరవించాలని, ప్రజల ఆరోగ్యం కంటే పరిశ్రమలు ముఖ్యమని భావించడం సరికాదన్నారు. అవసరమైతే ఉన్నతాధికారులు, ప్రభుత్వ విభాగాల దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్లి న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని తెలిపారు.జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఓంప్రకాష్ మాట్లాడుతూ, పర్యావరణాన్ని కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని, గ్రామస్తుల విజ్ఞప్తిని సంబంధిత అధికారులకు అందజేసి కంపెనీ ప్రతిపాదనను రద్దు చేసే దిశగా కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ డిగ్గే బాబు, రాష్ట్ర కార్యదర్శి కజమార్, ఆనంద్ , మేడ్చల్, సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు డాక్టర్ బాబు రావు, డాక్టర్ ఓంప్రకాష్, గ్రామ పెద్దలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని కంపెనీ ప్రతిపాదనకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. గ్రామంలో పరిశ్రమ ఏర్పాటును ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించబోమని గ్రామస్తులు స్పష్టంగా తెలియజేశారు.

# హాస్టల్ ని ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మార్వో

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**



ఖిలావరంగల్ మండలం మామునూర్ గ్రామంలో ని మహాత్మా జ్యోతిబా పూలే బీసీ వెల్ఫేర్ హాస్టల్ ని మండల ఎమ్మార్వో మహమ్మద్ ఇక్బాల్ ఆకస్మిక తనిఖీ చేశారు. వారితో కలిసి భోజనం చేసాడు. అక్కడ విద్యార్థులకు కల్పిస్తున్న సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు.భోజనం విషయంలో ఎలాంటి ఫిర్యాదులు ఉన్న తనకి నేరుగా తెలియజేయాలని విద్యార్థులకు తెలిపారు.హాస్టల్ వార్డెన్ తో మాట్లాడి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని తెలిపారు.వరంగల్ జిల్లా కలెక్టర్ సత్యశారద ఆదేశాల మేరకు ఈ తనిఖీలు నిర్వహించినట్లు ఎమ్మార్వో ఈ సందర్భంగా తెలిపారు.

# ఘనంగా వల్లెం శేఖర్ ఉద్యోగ విరమణ ఆత్మీయ సన్మాన సభ మరియు షష్టి పూర్తి మహోత్సవం

- ముఖ్య అతిథులుగా పాల్గొన్న మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి,
- తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

వల్లెం శేఖర్ సూర్యాపేటలో ఉపాధ్యా యులుగా 28 సంవత్సరాల పాటు పని చేసి వందలాది మంది విద్యార్థులను ఉత్త మ పౌరులుగా తీర్చిదిద్దారని మాజీ మం త్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంట కండ్ల జగదీశ్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. వల్లెం శేఖర్ సమాజ సేవలో కూడా పాలు పంచుకున్నారని, కుటుంబ పెద్దగా తన సోదరుడిని చదివించి, కుటుంబ సభ్యులకు , చెల్లెలు కుటుంబానికి అండగా నిలిచారని వారు అన్నారు. శనివారం నాడు స్థానిక కిరాణా ఫ్యాన్సీ అసోసియేషన్ బిల్డింగ్ నందు వల్లెం శేఖర్ పదవి విరమణ ఆత్మీయ సన్మాన సభ, మరియు షష్టిపూర్తి కార్యక్రమం కన్నుల పండువగా నిర్వహించారు. వల్లెం శేఖర్ కు ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ వల్లెం శేఖర్ బాలెం గ్రామవాసి, తనకు బాల్య మిత్రుడని, చాలా కష్టపడి పైకి వచ్చిన వ్యక్తని అన్నారు. వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం జిల్లా అధ్యక్షులు గా విశేష సేవలు అందించారని, అందరికి ఆదర్శప్రాయంగా



నిలిచారని తెలిపారు. ఉద్యోగ విరమణ అనంతరం బాలెంల గ్రామంలో జరిగే కార్యక్రమాలలో పాల్గొనాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వల్లెం శేఖర్ ఉమ దంపతులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో స్పైడ్ ఇండియా ఇంటర్నేషనల్ వ్యవస్థాపకులు పటేల్ శ్రీధర్ రెడ్డి, నాయకులు గండూరి ప్రకాష్, మారి పెద్ది శ్రీనివాస్ గౌడ్, వీరశైవ లింగాయత్ లింగ బలిజ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంకటాల సోమేశ్వరరావు, లింగప్ప, బొమ్మగాని శ్రీనివాస్ అడ్వకేట్, పిఆర్టియు నాయకులు కందుకూరి శివశంకర్, పిఆర్ టియు మండల అధ్యక్షులు వల్లెం శంకర్ ప్రసాద్, రామసాని శ్రీనివాస్ నాయుడు మాజీ ఎంపీపీ, మీలా లక్షాది, పటేల్ నర్సింహ రెడ్డి, ఉపాధ్యాయ మిత్రులు, స్నేహితులు పాల్గొన్నారు.

## మైనంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని తాండాలకు విద్యుత్తు వెలుగులు

- దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ సూచనల మేరకు విద్యుత్తు వెలుగులు
- గ్రామపంచాయతీ తండా వార్డు అభివృద్ధి ధ్యేయం
- మైనంపల్లి సర్పంచ్ కోర్ర రామ్ సింగ్ నాయక్

**దేవరకొండ నీలగిరి వార్త**

మైనంపల్లి గ్రామపంచాయతీ బీచ్యతాండ. కొర్రతండా. మైనంపల్లి గ్రామాలలో ఎమ్మెల్యే బాలునాయక్ సూచన మేరకు లైట్లు వేయించిన మైనంపల్లి సర్పంచ్ కొర్ర రాంసింగ్ నాయక్.పాల్గొన్న ఉప సర్పంచ్ లాలూ వార్డు సభ్యులు కొర్ర కిషన్. లక్ష్మీ ప్రశాంత్. సునీత బద్దు నాయక్.సంతోష వెంకట్ గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు ఉన్నారు.



## పలువురిని పరామర్శించిన చల్మెడ

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు వేములవాడ నియోజకవర్గం కథలాపూర్ మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపీటీసీ మామిడిపల్లి రవి తల్లి ఇటీవల అనారోగ్యానికి కాగా చల్మెడ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా సిరికొండ గ్రామానికి చెందిన సిరాజ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా అలాగే వేములవాడ పట్టణ మాజీ కౌన్సిలర్ గోలి మహేష్ బావ గోలి రాజు అనారోగ్యానికి గురై చల్మెడ ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్న విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితి ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు.







## రామన్నపేట శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానంలో శివ ముక్కోటి సందర్భంగా.ఉత్తర ద్వార దర్శనం

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

శనివారం నగరంలో 29వ డివిజన్లోని రామన్నపేట, పాపయ్య పేటలో ఉన్నటువంటి శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం శివ పంచాయతన క్షేత్రంలో ఆరుద్ర నక్షత్రం , శివ ముక్కోటి సందర్భంగా ఉత్తర ద్వార దర్శనం తెల్లవారుజామున 5 గంటలకు ఆలయ పూజారి కక్కిరేణి కృష్ణమూర్తి ప్రారంభించడం జరిగింది ఆలయ సిబ్బంది నవీన్ స్థానికులు, శ్రీరాముల సురేష్, ఆనంద్ మోహన్, నాగ చందర్, సారయ్య, మిట్టపల్లి స్వామి, సనత్, గోపాల్, తదితరులు పాల్గొనడం జరిగింది అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు.



## వట్టెంలా గ్రామంలో పుట్టిన ప్రతి ఆడపిల్లకు 3000 పోస్ట్ ఆఫీస్ లో సుకన్య సమృద్ధి యోజన డిపాజిట్

- మరణించిన కుటుంబానికి 50 కిలోల బియ్యం వితరణ
- నా సొంత డబ్బులులతో చేస్తా
- వట్టెంలా గ్రామ సర్పంచ్ రంగు వెంకటేష్
- గ్రామ ప్రజలు సర్పంచ్ ను అభినందనలు తెలిపారు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం వట్టెంల గ్రామ ప్రజలందరికీ ఒక్క పెద్ద కొడుకుగా ఒక్క అన్నాగా నాకు సర్పంచ్ అవకాశం ఇచ్చినందుకు గ్రామ ప్రజలందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు అని సర్పంచ్ రంగు వెంకటేష్ తెలిపారు నూతన సంవత్సరంలో మొదటి ముందడుగు వేస్తూ మన గ్రామం వట్టెంలా లో జన్మించిన ప్రతి ఆడపిల్లకి 3000 రూపాయలు పోస్ట్ ఆఫీస్ లో సుకన్య సమృద్ధి యోజన ఖాతా లో వెయ్యడం మరియు మరణించిన వాళ్ళ కుటుంబానికి 50 కిలోల బియ్యం స్వంత ఖర్చులతో ఇవ్వడానికి నిర్ణయం తీసుకోవడం జరిగింది అని దీనికి మీ అందరి ఆదరాభిమానాలు ఉండాలని కోరుకుంటూ మీ రంగు వెంకటేష్ అని వట్టెంలా గ్రామ ప్రజలకు తెలియజేశారు ఇప్పటిదాకా ఎలక్షన్ల ముందు అందరూ హామీలు ఇచ్చి గెలవడానికి చేస్తారు కానీ వట్టెంలా సర్పంచ్ గెలిచాక కూడా గ్రామ ప్రజలకు గ్రామం వట్టెంలా లో జన్మించిన ప్రతి ఆడపిల్లకి 3000 రూపాయలు పోస్ట్ ఆఫీస్ లో సుకన్య సమృద్ధి యోజన ఖాతా లో వెయ్యడం మరియు మరణించిన వాళ్ళ కుటుంబానికి 50 కిలోల బియ్యం స్వంత ఖర్చులతో ఇవ్వడానికి నిర్ణయం స్వాగతం అని పాలకవర్గం ప్రజలు తదితరులు హర్షం తెలిపారు





## నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపిన మీలా మహదేవ్

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి ని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి, సుధాకర్ పివిసి డైరీ ని అందజేసిన సుధాకర్ పివిసి కంపెనీ ఎండి, సుధా బ్యాంక్ చైర్మన్ మీలా మహదేవ్ మరియు సుధా బ్యాంకు వైస్ చైర్మన్ కక్కిరేణి చంద్రశేఖర్.



## కోల్ ముంతల్ పహాడ్ సర్పంచుల ఫోరం అధ్యక్షురాలుగా రామావత్ సరస్వతి రవి నాయక్

- శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే బాలు నాయక్

**దేవరకొండ నీలగిరి వార్త**

కొండమల్లేపల్లి మండల సర్పంచ్ ఫోరం నూతన అధ్యక్షురాలిగా ఎన్నికైనకోల్ ముంతల్ పహాడ్ గ్రామ పంచాయతీ సర్పంచ్ రమావత్ సరస్వతి రవి నాయక్ ని శనివారం రోజున దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ శాలువాతో సన్మానించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ సర్పంచ్ల సమన్వయంతో మండలంలోని గ్రామాల అభివృద్ధికి సర్పంచ్ల ఫోరం కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు.ప్రజల సమస్యల పరిష్కారంలో ముందుండి పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కొండమల్లేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఊట్కూరి వేమన్ రెడ్డి,గుర్రపు తండా సర్పంచ్ రమావత్ సేవా నాయక్,రామునిగుండ్ల తండ సర్పంచ్ సంగీత సురేష్ నాయక్, మాజీ సర్పంచ్ అరుణ శక్రు నాయక్,కొర్ర తండ ఉప సర్పంచ్ నాగరాజ్ నాయక్, తదితర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## దేవరకొండ కస్తూర్బా పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**దేవరకొండ నీలగిరి వార్త**

భారతదేశ మొట్టమొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని పురస్కరించుకొని శనివారం దేవరకొండ పట్టణంలోని కస్తూర్బా పాఠశాల లో సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్ర పటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు . పాఠశాలలోని పలువురు ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించి చిన్నారులతో సంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే మహిళలు దళితులు గిరిజనులు వంటి అణగారిన వర్గాలకు విద్య అందించాలని దృఢ సంకల్పంతో ఎన్నో అవమానాలకు ఓర్చి తాను చదివి ఇతరులకు చదువు నేర్పించి దేశంలోని మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా భారతదేశం గర్వించదగినదిగా నిలిచారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఉపాధ్యాయినీలు విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యంతోనే ఎక్కడి పనులు అక్కడే

- అయినా పట్టించుకోని సిఎం రేవంత్ రెడ్డి
- జాగృతి ప్రజాబాటలో కవిత విమర్శలు

**సూర్యాపేట,జనవరి3 నీలగిరి వార్త**

తెలంగాణలో అభివృద్ధి పనులు జరగడం లేదని.. అయిన సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రశ్నించారు. కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యంతోనే ఎక్కడి పనులు అక్కడే ఆగిపోయాయని ఆరోపణలు చేశారు. ఇవాళ(శనివారం) సూర్యాపేట జిల్లాలో జనం బాటలో భాగంగా కవిత పర్యటించారు. పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలు, రైతులతో ముఖాముఖి సమావేశం నిర్వహించారు. ఈక్రమంలో ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని భరోసా కల్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు కవిత. సూర్యాపేట జిల్లాలో అభివృద్ధి పనులు ఎక్కడవి అక్కడే ఆగిపోయాయని.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నల వర్షం కురిపించారు. జిల్లా అభివృద్ధిలో ఎలాంటి పాత్ర పోషించాలనే విషయంపై తాను దృష్టి పెట్టానని చెప్పుకొచ్చారు. అర్వపల్లి మండలంలోని కేజీవీబీ స్కూల్‌ను పరిశీలించానని తెలిపారు. గత ఏడాదిలో తుపాను వచ్చి ఈ స్కూల్ మునిగిపోతే కలెక్టర్ వచ్చి పరిశీలించారని.. కానీ ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు ఎందుకు తీసుకోలేదని నిలదీశారు కవిత. రాష్ట్రంలో పంట కాల్వల మెయింటెనెన్స్ సరిగా లేదని అన్నారు. కాల్వల్లో కంప చెట్లు పెరిగాయని చెప్పుకొచ్చారు. నీళ్లు రాక అన్నదాతలు ఇబ్బంది పడుతున్న పట్టించుకోరా అని ÷ర్ అయ్యారు. ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ విభాగానికి కనీసం నిధులు ఎందుకు ఇవ్వటం లేదని ప్రశ్నించారు.

## శ్రీ ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్ నందు ఘనం గా సావిత్రీబాయి పూలే 195వ జయంతి వేడుకలు

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్) కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ మండలం గాజులరామారం డివిజన్, శ్రీ చిత్తారమ్మ దేవి నగర్ నందు కల శ్రీ ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్ నందు మహిళ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనం గా జరిగాయి. ఈ కార్యక్రమానికి పాఠశాల చైర్మన్ మరియు డైరెక్టర్ శ్రీ సొంటిరెడ్డి పున్నారెడ్డి గారు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సావిత్రీబాయి పూలే 195వ జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవాలని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పిలుపుశీదుకుని గత ఏడాది నుండి ఈ వేడుకలు ప్రతి పాఠశాల నందు ఘనం గ నిర్వహించ బడుచున్నాయి అని చెప్పారు. ఇల్లాలి చదువు ఇంటికి వెలుగు అని తెలియచేసి ప్రతి మహిళ ఉపాధ్యాయరాలను వారి సేవలను కొనియాడారు. ఈ సందర్భశీను పురస్కరించుకుని పాఠశాల లో ఉన్న మహిళ ఉత్తమ ఉపాధ్యాయరాళ్ళను ఘనం గా సత్కరించి వారి విశిష్ట సేవలను జ్ఞాపకం చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి పాఠశాల అకడమిక్ డైరెక్టర్ శ్రీమతి చైతన్య పున్నారెడ్డి, ప్రదానోపాధ్యాయురాలు శ్రీమతి గ్లోరి విల్సన్, ఉపాధ్యాయ బృందం మరియు చిన్నారులు పాల్గొన్నారు.




## నూతన సంవత్సరం సందర్భంగా నర్సారెడ్డి భూపతి రెడ్డి గారికి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్) కుత్బుల్లాపూర్:**

భూపతి రెడ్డి కార్యాలయంలో పలువురు నాయకులు నూతన సంవత్సరం సందర్భంగా మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతి రెడ్డికి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, కుత్బుల్లాపూర్ యువ నాయకులు నర్సారెడ్డి తేజ రెడ్డి, సీనియర్ నాయకులు శ్యామ్ గౌడ్, ముత్యం రెడ్డి, మాజీ కార్పొరేటర్ దివాకర్, జిల్లా యూత్ కాంగ్రెస్ సెక్రటరీ బత్తుల చిరంజీవి, ఆంజనేయ వర్మ, భాస్కర చారి, సురేందర్, సుబ్బు మరియు దివాకర్ మిత్రమండలి, దినేష్, శ్రీనివాస్, అశోక్ రెడ్డి, పాల్, రోషన్, చెవిటి శ్రీనివాస్, సిరిగళ్ళ బాబు పాల్గొన్నారు.



## సీనియర్ నాయకులు మువ్వ సత్యనారాయణ కి నూతన సంవత్సర శుభాకాంక్షలు

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త.**

నూతన సంవత్సర సందర్భాన్ని పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మొవ్వ సత్యనారాయణ ని ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి.ఎస్.ఆర్.కె ప్రసాద్ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా డి ఎస్ ఆర్ కె ప్రసాద్ మొవ్వ సత్యనారాయణ ను శాలువ తో సత్కరించి పుష్పగుచ్ఛం అందించి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్, మియాపూర్ డివిజన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ టీమ్ సభ్యులు భాష, రవి, సురేందర్, రాంబాబు, మూర్తి, శేఖర్ నాయుడు, వెంకట్రావు, ఎం ఆర్ కె చౌదరి, వినోద్ చౌదరి, శ్రీను, శ్రీకాంత్, పెద్దబాబు, సుదులగుంట్ల ప్రసాద్, రాజేష్, తులసి, పవన్, బాలు, చిన్న, బొజ్జ రవికుమార్, సతీష్, సింహాచలం, కమలాకర్ రెడ్డి, పవన్ రెడ్డి, నరేష్ (నాని), పవన్, అభిజిత్, రాము తదితరులు పాల్గొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది.



## విజేత సూపర్ మార్కెట్స్ అధినేతను మర్యాదపూర్వకంగా కలిసిన డి ఎస్ ఆర్ కె ప్రసాద్

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

నూతన సంవత్సర సందర్భాన్ని పురస్కరించుకుని విజేత సూపర్ మార్కెట్స్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ జగన్ మోహన్ రావు ని ప్రసాద్స్ ఫౌండేషన్ ఫౌండర్ చైర్మన్, మియాపూర్ డివిజన్ సీనియర్ నాయకులు డి.ఎస్.ఆర్.కె ప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జగన్ మోహన్ రావు కి ప్రసాద్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ శాలువాతో ఆయనను సత్కరించడం జరిగింది.




## మల్కాజిగిరిలో పూలే జయంతి సంబరాలు ఉపాధ్యాయులకు చీరలతో సన్మానం

**మల్కాజ్గిరి నీలగిరి వార్త ప్రతినిధి**

చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా శనివారం మానవ సేవే మాధవసేవ వాట్సాప్ గ్రూప్ ఆధ్వర్యంలో మల్కాజిగిరి నియోజకవర్గంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. పేద, మధ్యతరగతి విద్యార్థులకు నిస్వార్థంగా చదువును బోధిస్తున్న ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులను గౌరవించాలనే సదుద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించి, ఉపాధ్యాయులను చీరలతో సత్కరించారు. ఈ సందర్భంగా మానవసేవే మాధవసేవ వాట్సాప్ గ్రూప్ అధ్యక్షుడు కుమ్మరి రాజు మాట్లాడుతూ, మహిళల హక్కుల కోసం, బాల్య వివాహాలు, సతీస హగమనం, శిరోముండనం, మూఢనమ్మకాల నుండి మహిళలను విముక్తి చేయడానికి జీవితాంతం పోరాడిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. బడుగు బలహీన వర్గాల మహిళల చదువు కోసం మొట్టమొదటిగా ఉచిత పాఠశాలలను ఏర్పాటు చేసి, మహిళల శ్రేయస్సుకే తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప వ్యక్తిత్వం ఆమెదని అన్నారు. అలాంటి మహనీయురాలి జయంతి రోజున ప్రభుత్వ పాఠశాలలో సేవలందిస్తున్న ఉపాధ్యాయులను సన్మానించుకోవడం తమ పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామని పేర్కొన్నారు. బాలికల పాఠశాల ఉపాధ్యాయినీలు మాట్లాడుతూ, నేడు సమాజంలో మహిళలు ఉన్నత స్థాయికి



చేరుకోవడానికి, దేశానికే రాష్ట్రపతిగా ఉన్న ద్రౌపది ముర్ము వంటి మహిళలు ఎదగడానికి కూడా సావిత్రిబాయి పూలే చేసిన త్యాగాలే ప్రేరణగా నిలిచాయని తెలిపారు. కార్యక్రమంలో మానవసేవే మాధవసేవ ప్రతినిధులు కుమ్మరి రాజు, మహమ్మద్ రషీద్, శ్రీనివాస్ చారి, జంగాల శ్రీరామ్ యాదవ్, లయన్ హనుమంతరావు, కోలుముల లక్ష్మణరావు, డాక్టర్ సుధాకర్తో పాటు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

## సంఘ సేవకురాలు సావిత్రిబాయి పూలే 195 వ జయంతి కార్యక్రమం

### - ఏ ఐ ఎఫ్ డి డబ్ల్యూ గ్రేటర్ హైదరాబాద్ కమిటీ ఘనంగా నిర్వహణ

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

శనివారం రోజున సావిత్రిబాయి పూలే 195 వ జయంతి సందర్భంగా ఏ ఐ ఎఫ్ డి డబ్ల్యూ గ్రేటర్ హైదరాబాద్ కమిటీ ఆధ్వర్యంలో వి అనిత అధ్యక్షతన మియాపూర్ డివిజన్ పరిధిలోని ఎం ఎ నగర్ లో సావిత్రిబాయి పూలే చిత్ర పటానికి ఎ ఐ ఎఫ్ డి డబ్ల్యూ రాష్ట్ర నాయకులు తాండ్ర కళావతి, పి భాగ్యమ్మ పూలమాలవేసి ప్రారంభించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో ఆడపిల్లలందరూ సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు అదేవిధంగా సమాజం కోసమే జీవించి సమాజం కోసమే మరణించిన వ్యక్తి మాత్రమే సావిత్రిబాయి పూలే అని అన్నారు. సావిత్రిబాయి పూలేను స్త్రీలు అందరూ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు స్త్రీలను కుటుంబాలకు చెందిన ఆస్తులుగా భౌతిక లైంగిక అవసరాలకు ఆర్థిక ప్రయోజనాలకు ఒక యంత్రంగా మాత్రమే చూసే పరిస్థితులు ఈనాటి సమాజంలో ఉన్నాయని వాటన్నిటిని నిలదొక్కుకొని స్త్రీలు అన్ని రంగాలలో రాణించాలని అదేవిధంగా స్త్రీల జీవన స్థితిగతులు విద్య నేర్చుట ద్వారానే సాధ్య సాధ్యమవుతుంది, అలాగే సావిత్రిబాయి పూలే సమాజంలో ఆ సమతల మీద అలుపెరుగని పోరాటం చేశారని,బడుగు బలహీన వర్గాలకు విద్య వ్యాప్తి కోసం కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ప్రతి ఒక్కరూ




వారి ఆశయ సాధనకు పునరంకితం కావాలని కోరారు. ఈ జయంతి కార్యక్రమంలో మహిళా సంఘం నాయకులు కుంభం సుకన్య,శివాని , ఇందిర రాణి పుష్పలత సుల్తానా బేగం రజియా బేగం గీత లక్ష్మీ, అమీనా బేగం, రాణి యువజన సంఘ నాయకులు వనం సుధాకర్, టీ అనిల్ కుమార్,ఇస్లావత్ దశరథ్ నాయక్, డి మధు సూదన్, పల్లె మురళి, డి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ హౌస్ అరెస్ట్ లు ప్రజాస్వామ్యంపై దాడి

### - బి ఆర్ ఎస్ పార్టీ నేత మారబోయిన రవియాదవ్

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

శనివారం రోజు ఉదయం ఆటోవాలా సమస్యల పై అసెంబ్లీ ముట్టడి పిలుపు మేరకు సన్నద్ధం అవుతుండగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు మారబోయిన రవి యాదవ్ ని పోలీసులు అక్రమంగా హౌస్ అరెస్ట్ చేయడం, అనంతరం గచ్చిబౌలి పోలీస్ స్టేషన్కు తరలించడం జరిగింది. ఈ సందర్భంగా వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. ఆటో యూనియన్ అధ్యక్షుడిగా ఉండడం నేరమా?ఆటో డ్రైవర్లకు అండగా నిలవడం తప్పాఎన్నికల ముందు ఇచ్చిన హామీలను గుర్తు చేయడం నేరమా,ప్రభుత్వాన్ని ప్రశ్నించడం రాజ్యాంగ విరుద్ధమా?ఎన్నికల ముందు ఆటో కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని గుర్తుచేస్తూ అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చిన ఆటో యూనియన్ నాయకులను అరెస్ట్ చేయడం పూర్తిగా ప్రజాస్వామ్య విరుద్ధం. ఇది ప్రజల గొంతును నొక్కే ప్రయత్నం తప్ప మరొకటి కాదు. ఆటో అన్నదమ్ములు అడుగుతున్నది ఏదైనా అక్రమమా?ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు గురించి ప్రశ్నించడం నేరమా? ప్రజా సమస్యలపై ప్రశ్నించే వారిని ముందస్తుగా అరెస్ట్ చేయడం నిరంకుశ పాలనకు నిదర్శనం. శని వారం రోజు అసెంబ్లీలో ఆటో కార్మికులకు సంబంధించిన హామీలపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది. కానీ సమస్యలను పరిష్కరించకుండా, నాయకులను బెదిరించడం, అరెస్టులు చేయడం ద్వారా ప్రభుత్వం తన వైఫల్యాలను దాచే ప్రయత్నం చేస్తోంది. బీఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన నిలబడుతుంది. రవి యాదవ్ అరెస్ట్ ప్రజల గొంతును అణచే ప్రయత్నం. ఈ ప్రభుత్వ నిర్బంధం ను ప్రజలు గమనిస్తున్నారు. ప్రజా సమస్యల కోసం పోరాడినందుకు అరెస్టులు చేస్తే పోరాటం మరింత బలంగా మారుతుంది వెనక్కి తగ్గేది లేదు అని బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు మారబోయిన రవియాదవ్ తెలిపారు.



## గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో - బిజెపి విజయం కోసం డివిజన్ సమావేశం

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

రాబోయే గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో మియాపూర్ డివిజన్లో పరిధిలోని నూతనంగా ఏర్పడ్డ డివిజన్లలో కాషాయపు జెండా ఎగరాలని డివిజన్ అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో డివిజన్ స్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది డివిజన్లోని శక్తి కేంద్ర ఇన్చార్జులు బూత్ అధ్యక్షులు , ముఖ్య కార్యకర్తల సమావేశం మియాపూర్ ఆర్.బి.ఆర్ కాంప్లెక్స్ ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా అర్బన్ ఇన్చార్జి ఆలే భాస్కర్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు వనం పల్లి శ్రీనివాస్ రెడ్డి శేర్లింగంపల్లి కంటెస్టెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి రవికుమార్ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మైపాల్ రెడ్డి సీనియర్ నాయకులు పార్టీ సీనియర్ నాయకులు బల్దా అశోక్, రాచమళ్ళ నాగేశ్వర్ గౌడ్ జిల్లా సెక్రెటరీ మాణిక్ రావు, మనోహర్ , ఆకుల మహేష్, కుమారస్వామి విజేందర్ సింగ్ గుండె గణేష్ ముదిరాజ్, కిరణ్ కుమార్ రెడ్డి, రాజేష్ గౌడ్, చందు, శివారెడ్డి, రామకృష్ణారెడ్డి, రత్నకుమార్, ఆంజనేయులు నాగేశ్వరరావు, డి ప్రసాద్, ఎం సురేష్, శివ రాజ్ బాబు, వినోద్, కే ప్రసాద్, వెంకట్, సిద్దు, ఠాగూర్, వెంకట్, రాము, శ్రీధర్, చోటారాం, సోను, డేవిడ్, ప్రసన్న, కమల్ పాండే, సత్యనారాయణ అప్పారావు, కాసిం, రెడ్డమ్మ, లక్ష్మి, ముఖేష్, రవికాంత్,



సుమన్, శీను, బజరంగ్దళ్ శ్రీధర్ రెడ్డి, అనిల్, దత్తు, రవీంద్ర నాయక్, అభి, అన్ని మోర్చా ల అధ్యక్షులు బీజేవైఎం ఆకుల మన్యం ఓ బి సి మోర్చా బాలు యాదవ్ ఎస్టి మోర్చా రవీందర్ నాయక్, ఎస్సి మోర్చ పత్తి బసవ శివ, మహిళా మోర్చా మాధురి మైనార్టీ మోర్చా రురాసింగ్ మరియు పార్టీ సీనియర్ మహిళా కార్యకర్తలు సీనియర్ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వారి నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన - ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్) కుత్బుల్లాపూర్:**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం శంభీపూర్ లోని కార్యాలయంలో ఈరోజు బౌరంపేట్ ప్యాక్స్ (ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం) వారి నూతన సంవత్సర క్యాలెండర్ ను మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుఆవిష్కరించారు . ఈ సందర్భంగా వారందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో పీఏసీఎస్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, వైస్ చైర్మన్ వెంకటేష్ యాదవ్, డైరెక్టర్లు అర్కల జీతయ్య, సర్గారి భీమ్ రెడ్డి, దప్పు కిష్టయ్య, సత్తిరెడ్డి, ఇంద్రసేన రెడ్డి, మహిపాల్ రెడ్డి, మరియు తదితరులు పాల్గొన్నారు.

# మానవీయ విలువలతో కూడిన జీవితాన్ని కొనసాగిస్తున్న లయన్ ధనంజయ




- ఆయన జీవితం తెరిచిన పుస్తకం
- సామాజిక సేవతో కూడిన 75 ఏళ్ల ప్రస్థానం
- స్ఫూర్తిదాయకమైన జీవితాన్ని కొనసాగిస్తున్న ధనంజయ
- 75వ పుట్టినరోజు సేవాసముద్రం పుస్తక ఆవిష్కరణ

**దేవరకొండ నీలగిరి వార్త**

మానవీయ విలువలతో కూడిన జీవిత ప్రస్థానాన్ని తనకు తానుగా రచించుకొని అల్లరి వాడి నుండి అందరి వాడి వరకు ఎదిగిన ఆయన 75 ఏళ్ల జీవితం ఎందరికో ఆదర్శప్రాయంగా నిలుస్తుందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. లయన్ సముద్రాల ధనంజయ 75వ పుట్టినరోజున పురస్కరించుకొని సేవా సముద్రం 75 పుస్తక ఆవిష్కరణ కార్యక్రమాన్ని హైదరాబాదులో శ్రీ లక్ష్మీ కన్వెన్షన్ కర్మన్ఘాట్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని పుస్తకాన్ని ఆవిష్కరించి మాట్లాడుతూ అన్నారు. ప్రస్తుత సమాజానికి నిలువుటద్దంగా నిలిచి సమాజ సేవా శిఖరాన్ని తనలో అణువణువునా నింపుకొని అన్ని వర్గాలతో అనుబంధాన్ని పెంపొందించుకున్నారని తెలిపారు. దక్కన్ ల్యాండ్స్ ఎడిటర్ వేద కుమార్ మాట్లాడుతూ కనిపించిన తల్లిదండ్రులను జన్మంతా గుండెల్లో దాచుకుంటూ తన చుట్టూ స్నేహమనే అల్లికలతో నిర్మింప చేసుకున్నారని ధనుంజయ ఆయనలో ఉన్న నిజాయితీ నిబద్ధత ఈ 75 ఏళ్ల ప్రస్థానానికి నాంది పలికిందని తెలిపారు . మనిషి లో స్వార్థం రూపాంతరం చెందుతుంటే ఆయనలో మాత్రం అనువంతైన స్వార్థం లేకుండా నిజాయితీతో కూడిన జీవితాన్ని కొనసాగించారని ఇలాంటి వ్యక్తులు అర్దుగా ఉంటారని తెలిపారు. ఫిలిం మేకర్ మాభూమి నరసింహారావు మాట్లాడుతూ మనలోనే మన మధ్యనే ఇంతింతై భక్తుడింతై ఒక మహా వృక్షమై సమాజ ఫలాలను తనతో పాటు సమాజంలోని అనేక వర్గాల ద్వారా సేవా కార్యక్రమాలను చేపడుతూ కీర్తింపబడుతుండడం సామాన్యమైన విషయం కాదని తెలిపారు. ఎప్పుడో ఎక్కడో ఫలానా వాళ్లు ఇలా చేశారని చెప్పుకోవడం చూసాం కానీ మన మధ్యనే ఉంటూ ఆయనలో ఉన్నటువంటి దాతృత్వ హృదయాన్ని పంచేటువంటి గొప్ప మనస్తత్వం కలిగిన వ్యక్తి నాకు స్నేహితుడిగా దొరకడం తన అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. ఈ సందర్భంగా 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకొని కేక్ కోసి శుభాకాంక్షలు తెలియజేస్తూ సేవాసముద్రం 75 పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులు డాక్టర్ సముద్రాల రోజానందం భాగ్య యూఎస్ఏ , లయన్ ధనంజయ లక్ష్మీ సముద్రాల, విశిష్ట విశిష్ట అతిథులు ప్రముఖ చిత్రకారుడు తోట వైకుంఠం, దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్, ఫిలిం మేకర్ మాభూమి , నర్సింగరావు దక్కన్ లాండ్స్ ఎడిటర్ వేద కుమార్ మణికొండ, సిపిఐ జాతీయ కార్యదర్శి పల్ల వెంకట్రెడ్డి, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్, శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు కాశీనాథ్ చిలువేరు, రాష్ట్ర మున్సిపల్ చైర్మన్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు చిలంచర్ల విజయ్ కుమార్, దేవరకొండ మున్సిపల్ మాజీ చైర్మన్ అలంపల్లి నరసింహ, రిటైర్డ్ ఇంజనీర్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్యాంప్రసాద్ రెడ్డి ,లయన్ భీమయ్య జగిని, డాక్టర్ జి.ఎన్.రావు, సుదర్శన్ రెడ్డి, డాక్టర్ కిషోర్ ,లయన్ వాస నారాయణ, డాక్టర్ వెంకటేశం యూఎస్ఏ, డాక్టర్ శ్రీధర్ యూఎస్ఏ, ఎల్ఐసి ఏజెంట్ ఇమ్మడి భద్రయ్య ,లయన్ ధనంజయ లక్ష్మీ సముద్రాల, బంధుమిత్రుడు స్నేహితులు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.



# కృష్ణవేణి టాలెంట్ స్కూల్ 2026 క్యాలెండర్ ఆవిష్కరణ

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ నూతన సంవత్సర 2026 క్యాలెండర్ ను శుక్రవారం పాఠశాలలో ఉపాధ్యాయులు ఉపాధ్యాయినీలు విద్యార్థులతో కలిసి దేవరకొండ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ కరస్పాండెంట్ రాజ్ కుమార్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నూతన సంవత్సర క్యాలెండర్ ను రూపొందించి తల్లిదండ్రులకు అందించడం జరుగుతుందని తెలిపారు. నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరి కుటుంబాలలో ఆనందాలు ఆకాంక్షలు అనుకున్న టువంటి లక్ష్యాలు నెరవేరాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా చిన్నారులతో క్యాలెండర్ ప్రాముఖ్యతపై వివరించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రాజ్ కుమార్ రెడ్డి , ప్రిన్సిపాల్ నవీన్ గౌడ్, వైస్ ప్రిన్సిపాల్ అన్వర్ హుస్సేన్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ను సన్మానించిన సముద్రాల ఫ్యామిలీ

**దేవరకొండ నీలగిరి వార్త**

సామాజిక శిఖర శిల్పి స్నేహశీలి సముద్రమంత కుటుంబాన్ని తన హృదయంలో పదిలపరచుకొని 75 ఏళ్ల ప్రస్థానాన్ని పూర్తిచేసుకుని మరింత ముందుకు సాగుతూ సముద్రాల కీర్తి కి ప్రతిష్టలు తీసుకొచ్చిన సముద్రాల ధనంజయ జన్మదినాన్ని పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయనపై రచించుకున్న సేవాసముద్రం 75వ పుస్తకాన్ని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సముద్రాల కుటుంబ సభ్యులు దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ ను శాలువాలతో ఘనంగా సన్మానించి పూల బోకే అందించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా సముద్రాల కుటుంబ సభ్యులు మాట్లాడుతూ మొదటినుండి మా పట్ల మా కుటుంబం పట్ల ప్రేమ ఆప్యాయతలు చూపించారని నేడు జరిగేటువంటి 75వ పుట్టినరోజు కార్యక్రమానికి విచ్చేసి నందుకు మా కుటుంబ సభ్యుల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.



# ఘనంగా సావిత్రిబాయి పూలే 195వ జయంతి కార్యక్రమం

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద ఉదయం 9 గంటలకు బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు చలమల్ల నర్సింహా ఆధ్వర్యంలో భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 195 వ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. స్థానిక శాసనసభ్యులు మాజీ మంత్రివర్యులు గుంట కండ్ల జగదీష్ రెడ్డి విచ్చేసి సావిత్రి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి అనంతరం మాట్లాడుతూ భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు అయిన సావిత్రిబాయి పూలే భారతదేశ మహిళల హక్కుల కొరకు మహిళల సాధికారిత కొరకు చదివే మార్గమని చదివితేనే జీవితంలో వెలుగు వస్తుందని భావించి 150 సంవత్సరాల క్రితమే వర్ణ వివక్ష ఉన్న రోజుల్లో తను చదువుకోవడమే కాకుండా తన చదువును ఇతరులకు పంచాలని దూర దృష్టితో ఆలోచన చేసి తన భర్త జ్యోతిరావు పూలే వద్ద విద్యను నేర్చుకొని సొంతంగా పాఠశాలను, హాస్టల్లో నెలకొల్పి పురుషాధిక్యత రోజుల్లో ఎన్నోవ్యయ ప్రయాసలకు ఓర్చుకొని మొక్కవోని ధైర్యంతో స్త్రీలకు విద్యను అందించిన గొప్ప మహా నాయకురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు చలమల్ల నర్సింహ, బీసీ జేఏసీ నాయకులు కుంట్ల ధర్మార్జున్ లు మాట్లాడుతూ భారతదేశం బ్రిటిష్ వారి పాలనలో ఉన్న 170 సంవత్సరాల క్రితం మే బడుగు బలహీన వర్గాలకు స్వేచ్ఛ వాక్ స్వాతంత్రం లేని, పురుషాధిక్యత ఉన్న సమయంలో బడుగు బలహీన వర్గాల పురుషలను అగ్రవర్ణాలు చదువుకు దూరంగా ఉంచిన రోజుల్లో ఇల్లాలి చదువు ఇంటికి వెలుగు అని పులే భావించి కుటుంబంలోని స్త్రీలు విద్య నేర్చుకుంటే తన సంతానం విద్యావంతులవుతారు తద్వారా కుటుంబం, గ్రామము రాష్ట్రము దేశం అభివృద్ధి చెందుతుందని భావించి పులే తన భార్యకు విద్యను నేర్పించడం జరిగింది అని అన్నారు. విద్యనే కాకుండా సామాజిక రుక్మతలను రూపుమాపడానికి బాల్య వివాహాలను, సతీసహగమనాన్ని, అంటరానితనాన్ని, వరకట్నాన్ని, అరికట్టడం జరిగింది. వితంతువులకు పునర్వివాహాలను జరిపించినారు. అంతేకాకుండా తను సంతానాన్ని కనడం వల్ల స్వార్థం పెరుగుతుందని సమాజానికి సేవ చేయలేమని భావించి సంతానాన్ని కనకుండా బీద బ్రాహ్మణ బాలుడు యశ్వంత్ ను పెంచుకోవడం జరిగిందని అన్నారు. సావిత్రి బాయి త్యాగశీలతను మనందరం స్మరించుకోవాలన్నారు. అంతేకాకుండా సొంతంగా వైద్యశాలలు నెలకొల్పి ప్లేగు వ్యాధిగ్రస్తులకు వైద్యాన్ని అందించి వ్యాధిగ్రస్తులను తన ఇంట్లో ఉంచుకొని వారికి భోజనాన్ని అందించి కంటికి రెప్పలాగా నిరంతరం తన తుది శ్వాస వరకు సేవలు చేసి అదే ప్లేగు వ్యాధితో మరణించడం జరిగిందని అన్నారు. వారి యొక్క త్యాగాన్ని పోరాటాన్ని సేవా తత్వాన్ని స్ఫూర్తిగా తీసుకొని వారి ఆశయ సాధన కొరకు మనమందరం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వై. వెంకటేశ్వర్లు, మారిపెద్ది శ్రీనివాస్ గౌడ్ ,జర్నలిస్టు డాక్టర్ బంటు కృష్ణ, మట్టిపెల్లి సైదులు, జీడి బిక్షం, చిలువేరు నరసింహారావు, దాసరి వెంకన్న యాదవ్, బత్తుల దశరథ, నారబోయిన వెంకట్ యాదవ్, తూడి నరసింహారావు, బండపల్లి శ్రీనివాస్ గౌడ్, కోడి లింగయ్య యాదవ్, తన్నీరు వాసుదేవ్, మట్ట రమేష్ యాదవ్, కునుకుంట్ల సైదులు, బొమ్మగాని శ్రీనివాస్ గౌడ్, యలగందుల సుదర్శన్, కీర్తి వెంకటేశ్వర్లు, మన్నె యాదగిరి, నారబోయిన కిరణ్, కటికం రమేష్, పేరూరి రమణ, దోరపల్లి రవి, గంగాధర జానకి రాములు తదితరులు పాల్గొన్నారు.



# ఆర్కే సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలి దుప్పట్లు పంపిణీ

**దేవరకొండ నీలగిరి వార్త**

అర్ధరాత్రి వణుకుతూ బస్టాండులో నిద్రిస్తున్న వారికి దుప్పటిని అందించి వారికి బాసటగా నిలిచారు. ఆసుపత్రి లో అటెండర్ పేషెంట్లకు సైతం దుప్పట్లు అందజేస్తూ చలి నుండి వెచ్చదనాన్ని పంచి మానవత్వాన్ని చాటుకున్నారు. దేవరకొండ పట్టణానికి చెందిన ఆర్కే సేవా ఫౌండేషన్ సభ్యులు గురువారం అర్ధరాత్రి అనుకున్నదే తడువుగా బస్టాండు ఆసుపత్రిలో చలికి వణుకుతూ నిద్రిస్తున్న 20 మందికి బ్లాక్ లను ఉచితంగా అందజేసి చలిలో నిద్రించడం వల్ల వచ్చే ఇబ్బందులను తెలియజేసి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్కే సేవా ఫౌండేషన్ కలిసికట్టుగా సమాజంలోని అవసరాలు ఉన్న వారికోసం తన వంతుగా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ, విజయ్, శ్రీను, మక్బూల్, రామ్ చరణ్ , వంశీ తదితరులు పాల్గొన్నారు.



# సావిత్రి బాయి పూలెకి నివాళులు అర్పించిన వట్టె జానయ్య యాదవ్

- సావిత్రి బాయి పూలె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టె జానయ్య యాదవ్

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

భారతదేశంలో మహిళా విద్యకు బాటలు వేసిన తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలె అని, సామాజిక వివక్ష, లింగ అసమానతలకు ఎదురొడ్డి విద్య ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమని నిరూపించిన గొప్ప మహనీయురాలని టిఆర్ పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టె జానయ్య యాదవ్ అన్నారు. ఆడపిల్లల విద్య కోసం ఆమె చేసిన పోరాటం నేటి తరాలకు ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. అంతేకాకుండా, వెనుకబడిన వర్గాలు, మహిళలు, దళితుల అభ్యున్నతికి ఆమె చేసిన సేవలు మరువలేనివని, ఆమె ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం ప్రతి సామాజిక కార్యకర్త, రాజకీయ నాయకుడి బాధ్యత అని వట్టె జానయ్య యాదవ్ తెలిపారు. తెలంగాణ రాజ్యాధికార పార్టీ కూడా సావిత్రి బాయి పూలె ఆశయాలకు అనుగుణంగా సమానత్వం, సామాజిక న్యాయం కోసం నిరంతరం పోరాటం చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మహిళా విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నీరజ గౌడ్, జిల్లా అధ్యక్షుడు మామిడి అంజయ్య, ప్రధాన కార్యదర్శి మీర్ అక్బర్,పట్టణ అధ్యక్షుడు కుంభం నాగరాజు, ఆత్మకూరు (ఎస్) మండల పార్టీ అధ్యక్షుడు బొల్లె సైదులు, యువజన విభాగం అధ్యక్షుడు కోల కరుణాకర్ ముదిరాజ్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఏశబోయిన మల్లేష్, బొమ్మగాని సైదులు,పగిళ్ల శరత్, లింగాల సైదులు, సేవ్యా నాయక్, కొన్నె మంజుల, నారాయణదాసు, కవిత కడియం వంశీ, మహేష్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని సావిత్రి బాయి పూలెకు ఘన నివాళులు అర్పించారు. ఆమె జయంతి సందర్భంగా విద్య, సమానత్వం, సామాజిక చైతన్యం పట్ల మరింత కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సర్పంచ్ చాట్ల రమాదేవిరాములు

**దేవరకొండ నీలగిరి వార్త**

రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రంను సద్వినియోగం చేసుకోవాలి అని తెలుగుపల్లి గ్రామ సర్పంచ్ చాట్ల రమాదేవిరాములు అన్నారు. శనివారం దేవరకొండ మండలం తెలుగుపల్లి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సర్పంచ్ చాట్ల రమాదేవిరాములు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేయాలని కోరారు. రైతులకు గిట్టుబాటు ధర అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.



# సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఘన నివాళులు

## - మోహన్ పవర్గిరిజన సంక్షేమ సంఘంనల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు

**దేవరకొండ నీలగిరి వార్త**

మహిళల విద్యే సమాజ అభివృద్ధికి పునాది అని నమ్మి,అక్షరాలనే ఆయుధాలుగా మలచుకుని సామాజిక అసమానతలపై పోరాడిన మహోన్నత వ్యక్తిత్వం,స్త్రీలకు చదువు అవసరం లేదని భావించిన అంధకార కాలంలోనేవిద్యా దీపాన్ని వెలిగించిన ధైర్యశాలి,భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలుసావిత్రిబాయి పూలే గారు.మహిళల విముక్తి ఉద్యమానికి ఆద్యురాలైన సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగావారి పవిత్ర స్మృతికిమోహన్ పవర్ గిరిజన సంక్షేమ సంఘం తరపున ఘన నివాళులు అర్పిస్తున్నాము. సావిత్రిబాయి పూలే మహిళలు, దళితులు, గిరిజనులు వంటి అణగారిన వర్గాలకువిద్య అందాలనే దృఢ సంకల్పంతో,సమాజం నుంచి ఎదురైన అవమానాలు, దూషణలు, అణచివేతలను తట్టుకొని,తన భర్త మహాత్మా జ్యోతిరావు పూలే తో కలిసి మహిళా విద్యా ఉద్యమానికి బలమైన పునాది వేశారు.ఆ కాలంలో బాలికలకు చదువు నేర్పడం పాపమని,స్త్రీలు ఇంటి నాలుగు గోడల మధ్యే ఉండాలనే మానసికత ప్రబలంగా ఉన్న సమయంలో, పాఠశాలలకు వెళ్లేటప్పుడు రాళ్లు, మట్టి విసిరినాతన లక్ష్యాన్ని వదలకుండా ముందుకు సాగారు.అక్షరాల ద్వారానే విముక్తి సాధ్యమని ఆమె ప్రపంచానికి నిరూపించారు. మహిళలకే కాదు,వితంతువులు, అనాథలు, అణగారిన వర్గాల పిల్లలు, సమాజం తిరస్కరించిన వర్గాల కోసంఆమె చేసిన సేవలు చిరస్మరణీయం.స్త్రీల ఆత్మగౌరవం, స్వతంత్రత, సమాన హక్కుల కోసం ఆమె చేసిన పోరాటం నేటికీ మనందరికీ ప్రేరణగా నిలుస్తోంది.నేటి సమాజంలో కొనసాగుతున్న మహిళలపై వివక్ష,విద్యా లోపం, బలహీన వర్గాలపై జరుగుతున్న అన్యాయాలను అంతం చేయాలంటే సావిత్రిబాయి పూలే చూపిన మార్గాన్ని అనుసరించాల్సిన బాధ్యత మనందరిపైన ఉంది.ఈ సందర్భంగామహిళల విద్యాభివృద్ధి,గిరిజనుల సామాజికఆర్థిక అభ్యున్నతి,సమానత్వం, సామాజిక న్యాయం సాధనకైమోహన్ పవర్ గిరిజన సంక్షేమ సంఘంతన పోరాటాన్ని మరింత బలోపేతం చేస్తుందనిప్రతిజ్ఞ చేస్తోంది. సావిత్రిబాయి పూలే గారి జీవితం ఒక సందేశం "విద్యే విముక్తి విద్యే శక్తి."ఆ మహనీయురాలి జయంతి సందర్భంగా మరోసారి వారి స్మృతికి ఘన నివాళులు అర్పిస్తూ,ఆమె కలలు కన్న సమానత్వ సమాజ నిర్మాణం కోసంఅందరం కలిసి కట్టుగా ముందుకు సాగుదాం.



# ఆర్ట్స్ కళాశాలలో సావిత్రిబాయి పూలే జయంతి

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో శనివారం సావిత్రిబాయి పూలే 195వ జయంతి వేడుకలను మహిళా అధ్యయన కేంద్రం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, విద్యార్థులు సావిత్రిబాయి పూలే ఆశయాలను పునికి పుచ్చుకొని సమాజ అభ్యున్నతికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. క్రమశిక్షణ, ధైర్యం, సంకల్పంతో బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి జీవితాంతం పాటుపడిన దీరవనితగా సావిత్రిబాయి పూలే నిలిచారని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ రెహమాన్, మహిళా అధ్యయన కేంద్రం డైరెక్టర్ శ్రీలక్ష్మి, డాక్టర్ కరుణాకర్, శ్రీధర్ కుమార్, డాక్టర్ శేషు, డాక్టర్ అంజన్ రావు, ఫిరోజ్ తదితరులు ప్రసంగిస్తూ సావిత్రిబాయి పూలే భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా విద్యారంగంలో విప్లవాత్మక మార్పులకు నాంది పలికారని తెలిపారు. మహిళా విద్య, సామాజిక సమానత్వం కోసం ఆమె చేసిన సేవలు చిరస్మరణీయమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని సావిత్రిబాయి పూలేకు ఘన నివాళులు అర్పించారు.



# వాసవిక్లబ్ సెంట్రల్ ఆధ్వర్యంలో మహాన్నదానం

వరంగల్ సిటీ, నీలగిరి వార్త

వాసవిక్లబ్ వరంగల్ సెంట్రల్ ఇంచార్జి ప్రెసిడెంట్ దివ్వెల పూర్ణచందర్ ఆధ్వర్యంలో శనివారం పౌర్ణమి, ఆరుద్ర నక్షత్రం ఉత్తర ద్వార దర్శనం సందర్భంగా వరంగల్ స్టేషన్ రోడ్డులోని ఆకారపు కాశీ విశ్వేశ్వరస్వామి దేవాలయం ఆవరణలో అన్నప్రసాద వితరణ చేశారు. స్వామివారిని ఉత్తర ద్వార దర్శనం చేసుకొని క్లబ్ సభ్యులు పూజలు నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం జరిగిన అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఐ ఈ సి అధికారి, డిస్ట్రిక్ట్ వి101ఏ ఇంచార్జి పొట్టి శ్రీనివాస్ గుప్త ప్రారంభించారు. ఈ సందర్భంగా 500 మంది భక్తులకు, బాటసారులకు అన్నప్రసాద వితరణ చేసినట్లు క్లబ్ ఇంచార్జి ప్రెసిడెంట్ దివ్వెల పూర్ణచందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ క్లబ్ సెక్రెటరీ చెల్పూరు హేముచందర్, ట్రెజరర్ కల్వ రాజ్ కుమార్, జడ్.సి అనంతుల కుమారస్వామి, డిస్ట్రిక్ట్ ఆఫీసర్స్ పాల సత్యనారాయణ, ఉప్పల మల్లికార్జున్, క్లబ్ సభ్యులు యాద శ్రీనివాస్, గుండా సురేష్, వి.రాజేంద్రప్రసాద్, జి.సుధాకర్, దేవా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# ఆధునిక సాంకేతిక మూలం గణితం - ప్రముఖ గణిత శాస్త్రవేత్త కుమారేశన్

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

సుబేదారిలోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల గణిత విభాగం విద్యార్థులకు ప్రముఖ గణిత శాస్త్రవేత్త, ఎమ్ టీ టీ ఎస్ డైరెక్టర్ ప్రొఫెసర్ కుమారేశన్ ప్రత్యేక ఉపన్యాసం అందించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో నేరుగా మమేకమై మాట్లాడుతూ గణితశాస్త్రానికి సంబంధించిన ప్రాథమిక భావనలు, వాటి ప్రాముఖ్యత , అనువర్తనాలపై విస్తృతంగా వివరించారు. విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సులభమైన ఉదాహరణలతో సమాధానాలు చెబుతూ, గణితంపై ఆసక్తిని పెంపొందించేలా ప్రసంగించారు. ఈ కార్యక్రమం విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా , ప్రేరణాత్మకంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల గణిత విభాగాధిపతి డా. టీ. నాగయ్య, అధ్యాపకులు డా. అంజన్ రావు, డా. రవికుమార్, డా. శ్రీలక్ష్మి, డా. మంజుల పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆచార్య కుమారేశన్ ని కాకతీయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ప్రతాప్ రెడ్డి రిజిస్ట్రార్ ఆచార్య రామచంద్రం , కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జ్యోతి సన్మానించారు.




# ఉర్సు కరీమాబాద్ దర్గా ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలించిన

- స్థానిక కార్పొరేటర్ మరుపల్ల రవి,
- ఉర్సు దర్గా పీఠాధిపతి ఉబేద్ బాబా

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

జనవరి 11 12 13 వ తేదీలలో జరుగు ఉర్సు దర్గా ఉత్సవాల్లో పాల్గొనే భక్తులకు అసౌకర్యం కలగకుండా దర్గా ప్రాంగణం అంతయు పరిశుభ్రతగా ఉండడానికి మహానగరపాలక సంస్థ ఆధ్వర్యంలో పారిశుద్ధ్యపనులు చేపడతామని వరంగల్ మహానగర పాలక సంస్థ ఎంహెచ్ఓ ఎం రాజేష్ అన్నారు శనివారం రోజున ఉర్సు దర్గా ప్రాంగణంలో 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి ఉర్సు దర్గా పీఠాధిపతి ఉబేద్ బాబా లతో కలిసి దర్గా ప్రాంగణాన్ని పరిశీలించినారు దర్గా ప్రాంగణంలో పెరిగిన పిచ్చి మొక్కలను పారిశుద్ధ సిబ్బంది తొలగించే పనులను పరిశీలించినారు కార్పొరేటర్ మరుపల్ల రవి మాట్లాడుతూ ఉర్సు దర్గా ఉత్సవాలకు అనేక మంది మహిళలు పాల్గొంటారని వారికి మొబైల్ టాయిలెట్స్ ఏర్పాటు చేయాలన్నారు ఉత్సవాలు జరిగే సమయంలో చెత్తాచెదారం పడకుండా వెనువెంటనే శుభ్రం చేయడానికి సిబ్బందిని నియమించాలన్నారు ఇట్టి కార్యక్రమంలో పీఠాధిపతి ఉబేదు బాబా సూపర్వైజర్ గోల్కొండ శ్రీను శానిటరీ ఇన్స్పెక్టర్ మధు మోహన్ రెడ్డి నాయకులు చాంద్ పాషా బాబా ఖాదర్ అలీ నబి అంజద్ జవాన్లు ఆదాం కృష్ణ జీవన్ అనిల్ సునీల్ లు ఉన్నారు.


# పొగమంచు కారణంగా రాత్రి, తెల్లవారుజామున ప్రయాణాలు చేయకండి

## - వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

వాతావరణంలో పొగమంచు తీవ్రత పెరగటంతో వీలైనంత వాహనదారులు రాత్రి, తెల్లవారుజామున ప్రయాణాలు చేయద్దని వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారువాతావరణంలో పొగమంచు తీవ్రత పెరగడం కారణంగా జరిగిన రోడ్డు ప్రమాదాల నేపథ్యంలో ప్రజలను వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రకటన చేస్తూ. రాత్రి, తెల్లవారుజామున దట్టమైన పొగమంచు కారణంగా రహదారులపై ఎదురుగా వచ్చే వాహనాలు, పాదాచారులను గుర్తించడం, వీక్షించే సామర్థ్యం తక్కువుగా వుంటుంది. ఈ సమయంలో చిన్నపాటి నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదాలకు దారితీసే అవకాశాలు ఉన్నందున, ప్రజలు అత్యవసరమైతే తప్ప ఈ సమయాల్లో ప్రయాణాలను మానుకోగలరని వరంగల్ సీపీ ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు. అలాగే పొగమంచు ఎక్కువగా ఉండే సమయంలో వాహనాలు నడుపుతున్నప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను సీపీ సూచింస్తూ. వాహనాలను వేగంగా నడపొద్దని, వాహనదారులు శ్రద్ధతో, నిదానంగా ప్రయాణించాలి. తక్కువ వీక్షించే సామర్థ్యం కారణంగా ఇతర వాహనాలు, పాదచారులు, మలుపులు, రోడ్డు విభాగాలు సరిగా కనిపించక ప్రమాదాలు సంభవించే అవకాశం ఉన్నందున, హెడ్‌లైట్లను లో బీమ్‌లో ఉంచి, ఫాగ్ లైట్లను వాడాలని సూచించారు. అత్యవసర సమయాల్లో ప్రయాణం తప్పనిసరి అయితే వాహనాల స్థితిని ముందుగానే తనిఖీ చేసుకోవంతో పాటు ముఖ్యంగా బ్రేకులు, లైట్లు, టైర్లు సరిగా ఉన్నాయో లేదో సరి చూసుకోవాలని. డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగం, ఆకస్మికంగా ఓవర్‌టేక్ చేయడం, ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘించడం వంటి ప్రమాదకరమైన చర్యలకు పాల్పడవద్దని. పోలీసుల సూచనలతో పాటు ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ వాహనదారులు వారి గమ్యస్థానాలకు క్షేమంగా చేరుకోవడమే వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రధాన లక్ష్యమని సీపీ వెల్లడించారు.




# సావిత్రిబాయి పూలే ఆదర్శాలతో మహిళా హక్కుల కోసం ఉద్యమించాలి

- ఎంసిపిఐ(యు)జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్.
- ఎంసిపిఐ(యు) ఆధ్వర్యంలో ఘనంగా సావిత్రిబాయి పూలే 195వ జయంతి.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

పెట్టుబడుదారి దోపిడి సమాజంలో మహిళలను సరుకుగా మార్చి హక్కులను హరించి అణిచివేస్తున్న ప్రస్తుత తరుణంలో సావిత్రిబాయి పూలే ఆలోచనలను ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకొని మహిళల హక్కుల రక్షణ కోసం రాజకీయాలకు అతీతంగా ఉద్యమాలను ఉధృతం చేయాలని ఎంసిపిఐ(యు)జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ పిలుపునిచ్చారు. శనివారం ఎంసిపిఐ(యు) నగర కమిటీ ఆధ్వర్యంలో మహిళా సంఘ సంస్కర్త అమరజీవి సావిత్రిబాయి పూలే 195వ జయంతిని వరంగల్ ఓంకార్ భవన్ ఆవరణలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు అనంతరం నగర కార్యదర్శి మాలోత్ సాగర్ అధ్యక్షతన జరిగిన జయంతి సమావేశంలో జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ సమాజంలో సగభాగమైన మహిళలపై అఘాయిత్యాలు విపరీతంగా పెరిగిపోతున్నాయని అందుకు అజ్యం పోసే విధంగా పెట్టుబడిదారుల కనుసనల్లో పాలకులు విధానాల రూపకల్పన చేస్తున్నారని పాశ్చాత సంస్కృతిని పెంచి పోషిస్తున్నారని అందులో మహిళలు బలైపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జీవన విధానం ఆలోచన ఆచరణ ఎంతో ఆదర్శంగా నిలిచాయని ఆమె పోరాటస్ఫూర్తి నేటి మహిళలకు, సమానత్వాన్ని కోరుకునే ప్రతి ఒక్కరికి ఎంతో అవసరమని ఆదిశలో రాజకీయాలకతీతంగా మహిళలను చైతన్యపరిచేందుకు కృషి చేయాలని కోరారు. అన్ని రంగాల్లో రాణిస్తున్న మహిళలకు అండగా నిలిచేందుకు పాలకులు మరిన్ని హక్కులను చట్టాలను రూపొందించాలని, మహిళల రక్షణ కోసం పాటుపడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సుంచు జగదీశ్వర్, ముక్కెర రామస్వామి నగర నాయకులు మహమ్మద్ మహబూబ్ బాషా మాలి ప్రభాకర్ అప్పన్నపురి నర్సయ్య యజ్ఞని మల్లికార్జున్ తాటికాయల రత్నం మహమ్మద్ ఇస్మాయిల్ జన్ను రమేష్ మార్త నాగరాజు చుక్క ప్రశాంత్ సుధా తదితరులు పాల్గొన్నారు.




# వరంగల్ కూరగాయల మార్కెట్ వర్తక సంఘం పై అసత్య ఆరోపణలను ఖండించిన

## - వర్తక సంఘం సభ్యులు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ లక్ష్మీపురం కూరగాయల మార్కెట్ వర్తక సంఘం ఆధ్వర్యంలో పత్రికా విలేకరుల సమావేశం వర్తక సంఘం అధ్యక్షులు జారతి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది ,స్థానిక కార్పొరేటర్ చింతాకుల అనిల్ కుమార్ ,రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ కన్వీనర్ బాష్పాక సదానందం, మార్కెట్ ప్రధాన కార్యదర్శి గులాం సర్వర్ మున్న, కోశాధికారి బాబురావు, వెంకన్న, ఉపాధ్యక్షులు కాసర్ల రాజు, పిన్న మల్లేశం పాల్గొనగా స్థానిక వ్యాపారస్తుడు 27 డివిజన్ కార్పొరేటర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ మార్కెట్ కు సంబంధించిన ఏ విషయమైనా మీకు ఎలాంటి అనుమానాలు ఉన్న నేరుగా మా మార్కెట్ కార్యవర్గాన్ని ఏ విషయంలోనైనా ఏ రోజైనా అడిగి తెలుసుకోవాలని అంతేగాని మీ ఊహాగానాలతో ఇష్టం వచ్చినట్లు ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోమని తెలియజేశారు, మొన్నటికి మొన్న మా నాయకుడు గోపాల నవీన్ రాజు జన్మదినశీ సందర్భంగా మేమందరం కలిసి మార్కెట్ వర్తక సంఘం ఆధ్వర్యంలో సొంత ఖర్చులతో వేడుక చేస్తే దానికి కూడా రాజకీయ రంగు అద్ది నిందించడం సమంజసం కాదు, మా ద్వారా ఎలాంటి తప్పుడు లెక్కలు జరిగినా తప్పుడు పనులు జరిగినా మా గళ్ళ పట్టి అడగవచ్చుని తెలియజేశారు, గతంలో జరిగిన తప్పిదాలను పునరావృతం కాకుండా నూతనంగా ఏర్పడిన కమిటీ ఆధ్వర్యంలో మార్కెట్ అభివృద్ధి లక్ష్యంగా ప్రతి పనిని అధికార గణంతో ముందుకు నడుస్తూ అన్ని వర్గాల శ్రేయస్సు కొరకు పాటుపడుతున్నామని చెప్పుకొచ్చారు, మా మధ్య ఎన్నో రకాలుగా విభేదాలు సృష్టించి మా ఐక్యమత్యంలో వర్గాలు సృష్టించాలని బయట వ్యక్తులు ఎదురుచూస్తున్నారని ఎప్పటికైనా నిజాలు తెలుసుకొని మేము చేస్తున్న మంచిది గుర్తించకుండా చెడు ప్రచారం చేయరాదని తీవ్రంగా ఖండించారు, ఈ కార్యక్రమంలో కొండా హరి, చమలసాగర్, బొత్త చందర్ ,పద్మ ,వీరన్న, రమేష్ ,నాగరాజు, హరినాథ్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.




# ఉర్సు కరీమాబాద్ దర్గా ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలించిన.స్థానిక కార్పొరేటర్ మరుపల్ల రవి

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

జనవరి 11 12 13 వ తేదీలలో జరుగు ఉర్సు దర్గా ఉత్సవాల్లో పాల్గొనే భక్తులకు అసౌకర్యం కలగకుండా దర్గా ప్రాంగణం అంతయు పరిశుభ్రతగా ఉండడానికి మహానగరపాలక సంస్థ ఆధ్వర్యంలో పారిశుద్ధ్యపనులు చేపడతామని వరంగల్ మహానగర పాలక సంస్థ ఎంహెచ్ఓ ఎం రాజేష్ అన్నారు శనివారం రోజున ఉర్సు దర్గా ప్రాంగణంలో 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి ఉర్సు దర్గా పీఠాధిపతి ఉబేద్ బాబా లతో కలిసి దర్గా ప్రాంగణాన్ని పరిశీలించినారు దర్గా ప్రాంగణంలో పెరిగిన పిచ్చి మొక్కలను పారిశుద్ధ సిబ్బంది తొలగించే పనులను పరిశీలించినారు కార్పొరేటర్ మరుపల్ల రవి మాట్లాడుతూ ఉర్సు దర్గా ఉత్సవాలకు అనేక మంది మహిళలు పాల్గొంటారని వారికి మొబైల్ టాయిలెట్స్ ఏర్పాటు చేయాలన్నారు ఉత్సవాలు జరిగే సమయంలో చెత్తాచెదారం పడకుండా వెనువెంటనే శుభ్రం చేయడానికి సిబ్బందిని నియమించాలన్నారు ఇట్టి కార్యక్రమంలో పీఠాధిపతి ఉబేదు బాబా సూపర్వైజర్ గోల్కొండ శ్రీను శానిటరీ ఇన్స్పెక్టర్ మధు మోహన్ రెడ్డి నాయకులు చాంద్ పాషా బాబా ఖాదర్ అలీ నబి అంజద్ జవాన్లు ఆదాం కృష్ణ జీవన్ అనిల్ సునీల్ లు ఉన్నారు.



# ఘనంగా ఆరుద్ర ఉత్సవం

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

శ్రీ కాశీ విశ్వేశ్వర ఆలయం ఆకారపు వారి గుడిలో తేదీ 3.1.2026 శనివారము శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి వారికి శివ ముక్కోటి సందర్భంగా స్వామివారికి ద్వార దర్శనం అద్భుతంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే భక్తులు హర హర మహాదేవ అంటూ స్వామివారికి పంచాంగభిషేకాలు చేశారు. ఆలయ అర్చకులు లంకా శివకుమార్ నటరాజ స్వామికి దివ్య పంచామృతంతో అభిషేకం చేశారు తర్వాత భక్తులందరూ పంచామృతాలతో హర హర మహాదేవ అంటూ అభిషేకాలు చేశారు ఉదయం 6 గంటలకు స్వామివారికి దివ్య ద్వార దర్శనం జరిగింది భక్తులు శంభో శంకర అంటూ నామస్మరణ చేస్తూ పరవశించిపోయారు. ఇట్టి కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ ట్రస్ట్ ఈ ఆకారపు హరీష్ కుమార్. స్వాతి దంపతులు పాల్గొన్నారు అర్చకులు జగన్మోహన్ శర్మ ఫణి శర్మ మరియు భక్తులు సంతోష్ కుమార్ శశిధర్ రాజ్ కోటి నాగరాజు రాజువేణు నాగలక్ష్మి సంధ్య విజయ శార్వాణి మమత గీత శ్రీవాణి మొదలగువారు పాల్గొన్నారు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ ఈవో పి వెంకట్రావు చర్యలు తీసుకున్నారు. ఆలయ సిబ్బంది లక్ష్మీ వీరన్న అరుణ పాల్గొన్నారు.



# హైవేపై మృత్యుపాశంలా గ్రానైట్ ట్రాక్టర్లు భయాందోళనలో వాహనదారులు

నీలగిరి వార్త నెలకొండపల్లి మండలం..

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండల కేంద్రం సమీపంలోని హైవేపై గ్రానైట్ రాళ్లను తరలి స్తున్న ట్రాక్టర్లు పై ఎలాంటి రక్షణ చర్యలు లేకుండా, పరిమితికి మించి భారీ గ్రానైట్ రాళ్లను లోడ్ చేసుకుని నెంబర్ ప్లేట్ లేకుండా ట్రాక్టర్లు వేగంగా వెళ్తున్నాయి. ఏమాత్రం పట్టు తప్పినా వెనుక వచ్చే వాహనదారుల ప్రాణాలకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



# జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలుపాల్గొన్న బీసీ జిల్లా నాయకుడు చింతల శంకర్

**నీలగిరివార్త దిఎల్లారెడ్డిప్రతినిధి**

భారతీయ తొలి మహిళా ఉపాధ్యాయురాలు మహిళల విద్యా కోసం ఎంతో కృషి చేసిన మహా వీర వనిత సావిత్రి బాయి పూలే జయంతి 03/01/2026 సందర్భంగా.. జయంతి కార్యక్రమాన్ని శనివారం రోజున ఉదయం 11.00 గంటలకు కామారెడ్డి జిల్లా కేంద్రం లోని మున్సిపల్ ఆఫీస్ వద్ద జాతీయ బీసీ సంక్షేమ సంఘం కామారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా జరపడం జరిగింది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిబా పూలే, సావిత్రి బాయి పూలే త్యాగాలు స్మరించుకున్నారు, వారి స్ఫూర్తి తో పోరాటం చేసి వారి ఆశయాలు సాధిద్దాం అని అన్నారు.

ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, బీసీ అధ్యాపకుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కాముని సుదర్శన్ నేత, బీసీ సంక్షేమ సంఘం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు చింతల శంకర్, జిల్లా మహిళా అధ్యక్షురాలు సునీత,జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెర రాజయ్య, జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జ్ రాజేందర్, జిల్లా మహిళా కార్యదర్శి లావణ్య,యువజన విభాగం జిల్లా ఇంచార్జీ శ్రావణ్ కుమార్ గౌడ్, రాజంపేట మండలం ఇంచార్జీ మురళి, కామారెడ్డి టౌన్ అధ్యక్షులు హరినాథ్ ఆర్య, టౌన్ ఉపాధ్యక్షులు సంగ గౌడ్,కామారెడ్డి టౌన్ కార్యదర్శి దినేశ్,సహాయ కార్యదర్శి పెంటయ్య, యూత్ కార్యదర్శి మహేష్ బాబు యువకులు తదితరులు పాల్గొన్నారు.



# బస్టాండ్ పరిసరాల్లో మద్యం దుకాణాలు తొలగించాలంటూ డిమాండ్

**నిలగిరి వార్త, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి:**

**జనవరి 03 :**



తేది: 02/01/2026

శ్రీయుత గౌరవనీయులైన అంతర్గాం గ్రామ సర్పంచ్ గారికి వ్రాయునది

ఆర్యా!

విషయం: బస్టాండ్ పరిసరాల్లో ఉన్న మద్యం దుకాణాల మూసివేత గురించి – వినతి.

మన గ్రామ బస్టాండ్ పరిసరాల్లో ప్రస్తుతం మద్యం దుకాణాలు కొనసాగుతున్న విషయం మీకు తెలియజేయదలచుకున్నాము. బస్టాండ్ అనేది మహిళలు, విద్యార్థులు, వృద్ధులు మరియు సాధారణ ప్రజలు నిత్యం రాకపోకలు చేసే ప్రజాస్థలం కావడం వల్ల, అక్కడ మద్యం దుకాణాల కారణంగా అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

ప్రత్యేకించి మద్యం సేవించిన వ్యక్తుల వల్ల అశాంతి, అసభ్య ప్రవర్తన, గొడవలు చోటుచేసుకుంటున్నాయి. దీని వల్ల మహిళలు మరియు విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నారు. అలాగే ప్రజా భద్రత, శాంతి భద్రతలకు భంగం కలుగుతోంది.

కావున ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని, బస్టాండ్ పరిసరాల్లో ఉన్న మద్యం దుకాణాలను మూసివేయడానికి తగిన చర్యలు తీసుకోవలసిందిగా మనవి చేస్తున్నాము.

కావున ఈ విషయంపై మీరు సానుకూలంగా స్పందించి తక్షణ చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నాము.

ధన్యవాదములతో,

ఇట్లు

గ్రామ ప్రజలు

విలేజ్ అంతర్గాం గ్రామ బస్టాండ్ పరిసరాల్లో కొనసాగుతున్న మద్యం దుకాణాల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు గ్రామ సర్పంచ్ జ్యోతి ప్రారమేశ్వర్‌కు వారు వినతి పత్రం సమర్పించారు. బస్టాండ్ అనేది మహిళలు, విద్యార్థులు, వృద్ధులు సహా సాధారణ ప్రజలు నిత్యం రాకపోకలు సాగించే ప్రజాస్థలం కావడంతో, అక్కడ మద్యం దుకాణాలు కొనసాగడం వల్ల అనేక సమస్యలు తలెత్తుతున్నాయని వారు పేర్కొన్నారు. ముఖ్యంగా మద్యం సేవించిన వ్యక్తుల వల్ల అశాంతి, అసభ్య ప్రవర్తన, గొడవలు చోటుచేసుకుంటూ మహిళలు, విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నారని తెలిపారు.ఇలాంటి పరిస్థితులు ప్రజా భద్రతకు, శాంతి భద్రతలకు భంగం కలిగిస్తున్నాయని, గ్రామ ప్రతిష్ఠకు కూడా మచ్చ తెస్తున్నాయని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని బస్టాండ్ పరిసరాల్లో ఉన్న మద్యం దుకాణాలను తక్షణమే మూసివేయాలని వారు సర్పంచ్‌ను కోరారు.ఈ అంశంపై సర్పంచ్ జ్యోతి ప్రారమేశ్వర్ సానుకూలంగా స్పందించి, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు సమాచారం.



# కుంచెకు ప్రాణం పోస్తే.. కాన్వాస్‌పై కవిత్వం!

**- అంతర్జాతీయ వేదికపై ఎల్లారెడ్డి సృజన కిరణం.. చిత్రకారుడు చుక్కా గోపాల్ గౌడ్'**

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి:**

కళకు ఎల్లలు లేవని, ప్రతిభకు సరిహద్దులు అడ్డు కావని నిరూపిస్తున్నారు ఎల్లారెడ్డి ముద్దుబిడ్డ, చిత్రకళా ప్రావీణ్యుడు చుక్కా గోపాల్ గౌడ్. రంగుల కలయికతో మూగబోయిన కాన్వాస్‌పై సజీవ కావ్యాలను ఆవిష్కరించడం ఆయన నైపుణ్యం. ఆయన వేసే ఒక్కో గీత ఒక లోతైన భావం.. ఆయన అద్దే ఒక్కో రంగు ఒక అద్భుత దృశ్యం. నిర్జీవ చిత్రాలకు ప్రాణం పోస్తూ, బొమ్మలతో మాట్లాడించే ఈ 'మాస్టర్ ఆర్టిస్ట్' ప్రయాణం నేడు గల్లీ నుండి గ్లోబల్ స్థాయికి చేరుకుంది.నాలుగు దశాబ్దాల చిత్రకళా తపస్సు1979లో హైదరాబాద్‌లోని ప్రతిష్ఠాత్మక జేఎన్టీయూ (జీచీమిఖ) లో చిత్రలేఖనంపై మక్కువతో అడుగుపెట్టిన గోపాల్ గౌడ్, అప్పటి నుండి కుంచెను వీడలేదు. సుమారు 40 ఏళ్లకు పైగా ఆయన సాగించిన ఈ ప్రయాణం ఒక నిరంతర సాధన. పైన మీరు చూస్తున్న చిత్రంలో బుద్ధుడి ముఖంలోని ఆ ప్రశాంతతను, ఆయన తన కుంచె కొనపై ఎంత అద్భుతంగా బంధించారో స్పష్టమవుతోంది. ఆయన చిత్రాల్లోని స్పష్టత చూస్తే అది పెయింటింగ్‌లా కాకుండా నిజమైన దృశ్యంలా అనిపించడం విశేషం. ఖండాంతరాలు దాటిన ఖ్యాతి: గ్లోబల్ జ్యూరీ మెంబర్‌గా..చుక్కా గోపాల్ గౌడ్ ప్రతిభ కేవలం గ్యాలరీలకే పరిమితం కాలేదు. దుబాయ్, బ్యాంకాక్, మరియు యూరప్ దేశాల్లో ఆయన చిత్రకళా ప్రదర్శనలు జరిగి, విదేశీ కళాకారులను సైతం ఆశ్చర్యపరిచాయి. లి అరుదైన గౌరవం: చిత్రకళా రంగంలో ఆయనకున్న అపారమైన అనుభవాన్ని గుర్తించి, 'సినీ బెల్జియా ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ 2026' మరియు 'ఫ్లోర్ & మిస్ వరల్డ్ 2025' వంటి ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ పోటీలకు జ్యూరీ మెంబర్‌గా (న్యాయ నిర్ణేత) ఎంపికయ్యారు. ఒక గ్రామీణ నేపథ్యం ఉన్న చిత్రకారుడు ఈ స్థాయికి ఎదగడం తెలుగు జాతికే గర్వకారణం.పురస్కారాల 'భారత విభూషణుడు'గోపాల్ గౌడ్ గారి సృజనను దేశం ఎప్పుడో గుర్తించింది. ఆయన సాధించిన మరికొన్ని మైలురాళ్ళు: లి భారత విభూషణ్ పురస్కారం: భారత ప్రభుత్వం నుండి 'భారత విభూషణ్' మరియు 'నేషనల్ ఆర్టిస్ట్' వంటి అత్యున్నత గౌరవాలు ఆయనను వరించాయి. లి బంగారు నంది సత్కారం: మంజునాథ ట్రస్ట్ వారు గోపాల్ గౌడ్ గారి కళా తపస్సును గుర్తిస్తూ ఆయనను 'బంగారు నంది' తో అత్యంత ఘనంగా సన్మానించారు. మరెన్నో అవార్డులు: మంజీరా ఫౌండేషన్ వంటి ప్రముఖ సంస్థల నుండి



ఉత్తమ చిత్రకారుడిగా అవార్డులు అందుకున్నప్పటికీ, ఆయనలో ఒదిగి ఉండే గుణం మాత్రం మారలేదు.పుట్టిన గడ్డపై మమకారంఅంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రతిష్టలు సంపాదించిన ఈ నాయకుని గొప్పతనం ఏమిటంటే, తన పుట్టిన గడ్డ ఎల్లారెడ్డిని ఎన్నడూ మరువలేదు. ఆ మరువలేని బంధంతోనే ఈ మధ్యనే ఎల్లారెడ్డిలో నూతన గృహాన్ని నిర్మించుకుని, అక్కడే నివసిస్తూ తన మట్టి మనుషులతో మమేకమవుతున్నారు. "ప్రభుత్వం చేయూతనిస్తే మరిన్ని అద్భుతాలు" – ఫోన్ ఇంటర్వ్యూలో గోపాల్ గౌడ్నీలగిరి వార్తతో ఫోన్ ద్వారా మాట్లాడిన ఆయన తన ఆవేదనను, ఆశయాలను పంచుకున్నారు: "మన మట్టిలో అద్భుతమైన కళాకారులు ఉన్నారు. సరైన ప్రోత్సాహం, గుర్తింపు దొరికితే ప్రపంచ పటంలో తెలంగాణ కళా వైభవాన్ని మరింత ఎత్తులో నిలబెట్టగలం. ప్రభుత్వం చిత్రకళను ఒక కెరీర్‌గా ప్రోత్సహించాలని కోరుకుంటున్నాను.

# నివాళులు అర్పించిన మాజీ - ఎమ్మెల్యే నల్లాల ఓదెలు

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

దాసరి రాజమ్మ మృతదేహం వద్ద నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు. మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలోని అంబేద్కర్ కాలనీకి చెందిన ప్రముఖ ఫుడ్ బాల్ క్రీడాకారులు, దళిత హక్కుల ఉద్యమకారులు దాసరి రాజనర్సు మాతృమూర్తి దాసరి రాజమ్మ శుక్రవారం తీవ్ర అనారోగ్యంతో కన్నుమూసారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, పలువురు ప్రతినిధులు వాసాల శంకర్, తుంగపిండి శంకర్, వాసాల సంపత్, సంగీ రవి, వీరస్వామి, షిర్కే వేల్పుల రవి రాజనర్సు ఇంటికి వెళ్లి రాజమ్మ మృతదేహం వద్ద నివాళులు అర్పించారు.



# ఎల్లారెడ్డిలో పోలీసుల మెరుపు తనిఖీలు:" సిఐ దొరగారి రాజారెడ్డి" ఆధ్వర్యంలో 'స్పెషల్ డ్రైవ్'

**నీలగిరి వార్త ది ఎల్లారెడ్డి ప్రతినిధి:**

జిల్లా ఎస్పీ రమేష్ చంద్ర (ఎస్పీ) ఆదేశాల మేరకు ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంతో పాటు పరిసర ప్రాంతాల్లో పోలీసులు 'స్పెషల్ డ్రైవ్' నిర్వహించారు. ఎల్లారెడ్డి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ) రాజారెడ్డి పర్యవేక్షణలో శనివారం చేపట్టిన ఈ తనిఖీలతో నిబంధనలు ఉల్లంఘించే వాహనదారుల్లో వణుకు మొదలైంది.నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలుశాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా, నేరాల నియంత్రణే లక్ష్యంగా ఈ తనిఖీలు నిర్వహించినట్లు సిఐ రాజారెడ్డి తెలిపారు. ఈ స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా ముఖ్యంగా ఈ క్రింది అంశాలపై దృష్టి సారించారు: లి వాహన తనిఖీలు: నంబర్ ప్లేట్లు సరిగా లేని వాహనాలు, సరైన ధృవీకరణ పత్రాలు (డాక్యుమెంట్స్) లేని వాహనదారులపై కేసులు నమోదు చేశారు. లి డ్రంక్ అండ్ డ్రైవ్: మద్యం సేవించి వాహనాలు నడిపే వారిని గుర్తించేందుకు బ్రీత్ అనలైజర్ పరీక్షలు నిర్వహించారు. లి మైనర్ డ్రైవింగ్: లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపే మైనర్ల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని, వారి తల్లిదండ్రులపై కూడా చర్యలు ఉంటాయని హెచ్చరించారు.ప్రజల భద్రతే మా ప్రాధాన్యతఈ సందర్భంగా సిఐ రాజారెడ్డి మాట్లాడుతూ.. ఎస్పీ గారి ఆదేశాల మేరకు పట్టణంలో అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా నిరంతరం నిఘా ఉంచుతామని స్పష్టం చేశారు. "రాత్రి వేళల్లో అనవసరంగా రోడ్లపై తిరిగే వారిని, అనుమానితులను విచారిస్తున్నాం. ప్రజలు పోలీసులకు సహకరించాలి, అపరిచిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే సమాచారం అందించాలి" అని ఆయన కోరారు.యువతకు హెచ్చరికముఖ్యంగా యువత బైక్ రేసింగ్‌లు చేస్తూ ఇతరులను ఇబ్బంది పెడితే వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో ఎల్లారెడ్డి ఎస్ఐలు మరియు పోలీస్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# గోదావరిఖని వన్‌టౌన్ పరిధిలో బ్యాంకులు, ఏటీఎంలపై భద్రతా సమీక్ష

**- అనుమానాస్పద వ్యక్తులపై అప్రమత్తంగా ఉండాలి: బ్యాంకులకు పోలీస్ హెచ్చరిక**

**నిలగిరి వార్త, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి:**

**జనవరి 03 :**

ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు భద్రతా చర్యల్లో భాగంగా గోదావరిఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న పోలీస్ స్టేషన్ పక్కన ఎస్బిఐ బ్యాంక్, న్యూ అశోక్ థియేటర్ పక్కన యూనియన్ బ్యాంక్, మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా ఉన్న హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్,రమేష్ నగర్ లోని యూనియన్ బ్యాంక్ లలో, గోదావరి అర్బన్ బ్యాంక్ మున్సిపల్ ఆఫీస్,బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, గోదావరి అర్బన్ బ్యాంక్ మున్సిపల్ ఆఫీస్, ఇండియన్ బ్యాంక్ అలహాబాద్ బ్యాంక్ మార్కండేయ కాలనీ, గాయత్రి బ్యాంక్ లక్ష్మీ నగర్, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ లక్ష్మీ నగర్, ఎటిఎం సెంటర్ లను గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి తనిఖీలు నిర్వహించారు. అదేవిదంగా పోలీస్ స్టేషన్ పరిధిలోని మిగతా బ్యాంకుల్లో భద్రతపై ఎస్ ఐ అనూష, క్రైమ్ పార్టీ సిబ్బంది తనిఖీలు నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకుల్లో, ఏటీఎంల వద్ద తనిఖీలు నిర్వహించారు. నేరా నియంత్రణ ముందస్తు చర్యలలో భాగంగా బ్యాంక్, ఎటిఎం సెంటర్లలో అలారం పనిచేసేలా చూడాలని, అదేవిధంగా హై రిజల్యూషన్ కలిగిన సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలనీ అవి పని చేస్తున్నాయా లేదా తప్పనిసరిగా చెక్ చేయాలనీ సూచించి అందులో రికార్డు అయినా దృశ్యాలు, ఫోటో లు చెక్ చేయడం జరిగింది. ఏదైనా నేరం జరిగినప్పుడు సీసీ కెమెరాలు వలన నిందితులను గుర్తించడానికి, అనుమానాస్పద వ్యక్తులు బ్యాంకు ఏటీఎం పరిసరాల్లో తిరిగినా కూడా గుర్తించే అవకాశం ఉంటుందని సీఐ బ్యాంక్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ సీసీ టీవీ కెమెరాలు బ్యాంకులు భద్రత ప్రయోజనాల కోసం కలిగి ఉండాలని సూచించారు. తదనుగుణంగా బ్యాంకు భద్రతాంశాలపై బ్యాంకు ఆవరణ అంతా కవర్ అయ్యేలా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, స్ట్రాంగ్ రూమ్, సెక్యూరిటీ గార్డ్, సీసీ కెమెరాలు, లైటింగ్, సెక్యూరిటీ గార్డ్ ఏర్పాటు, బ్యాంకుల్లో భద్రతా లోపాలు ఉండకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. బ్యాంక్ కు వచ్చే కస్టమర్లకు ఎవరైనా ఎక్కువ సమయం బ్యాంక్ లో ఉన్నట్టు అనుమానస్పదంగా అనిపిస్తే సమాచారం చెప్పాలని, బ్యాంకు నుండి డబ్బులు డ్రా చేసుకొని వెళ్లేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కూడా కస్టమర్లకు అవగాహన కల్పించాలని బ్యాంక్ అధికారులకు సిఐ ఇంద్ర సేన రెడ్డి సూచించారు.



# బాధ్యతలు చేపట్టిన ఎస్సైకి శుభాకాంక్షలు తెలిపిన అజీజ్

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ పట్టణ నూతన బాధ్యతలు చేపట్టిన ఎస్సై భూమేష్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు ప్రముఖ విద్యావేత్త కాంగ్రెస్ నాయకులు అబ్దుల్ అజీజ్. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతు నూతనంగా బాధ్యతలు చేపట్టిన సబ్ ఇన్స్పెక్టర్ భూమేష్ మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపినట్లు చెప్పారు. జగిత్యాల జిల్లాకు చెందిన భుమేష్ కోల్ బెల్ట్ ప్రాంతంలో విధులు నిర్వహిస్తు ప్రజల ఆదరణ అభిమానం పొందారని అన్నారు. కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా నుండి రామగుండం కమిషనరేట్ వరకు భుమేష్ అందరికి సుపరిచితమైన అధికారి అని తన సేవలు ఆదర్శప్రాయం అని అన్నారు. అబ్దుల్ అజీజ్ వెంట యువ నాయకులు గంగారపు సత్య పాల్, ఎర్రబెల్లి రాజేష్, గండి కుమార్ ఉన్నారు.




Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

## ఎంపీ గడ్డం వంశీకృష్ణకు శుభాకాంక్షలు

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణని కలిసి శుభాకాంక్షలు తెలిపారు మంచిర్యాల జిల్లా డీసీసీ అధ్యక్షుడు పిన్నింటి రఘునాథరెడ్డి. ఈ సందర్భంగా రఘునాథరెడ్డి మాట్లాడుతూ పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీ కృష్ణ నూతన సంవత్సరం పురస్కరించుకొని కలిసి శుభాకాంక్షలు తెలిపినట్లు చెప్పారు. పార్లమెంట్ లోకి తెలంగాణ రాష్ట్రం నుండి యువ నేతగా అడుగుపెట్టిన గడ్డం వంశీకృష్ణ కార్మికులు, నిరుద్యోగం, పేదరికం, పెన్షన్, వందే భారత్ సహా ఇతర రైలు సదుపాయాల గురించి పార్లమెంట్ సమావేశాల్లో తన గళం వినిపించారని అన్నారు. గ్రీన్ ఎనర్జీ వ్యవస్థాపకుడిగా, మూడు నెలల క్రితం జరిగిన యు.ఎన్ ఐక్యరాజ్యసమితి సంస్థల సమావేశాలు జనరల్ అసెంబ్లీలో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించి ప్రపంచ ఆర్థిక సమస్యలు, సమ్మిళిత అభివృద్ధి పై మాట్లాడిన మాటలు గుర్తుచేసుకున్నారు. గడ్డం కుటుంబ సభ్యుల స్ఫూర్తితో జిల్లా ప్రజలకు సేవలు అందిస్తానని జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం పని చేస్తానని అన్నారు.



## లింగాల సత్యనారాయణకు ఘన సన్మానం

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మందమర్రి ఏరియా ఉపాధ్యక్షులుగా ఎంపికైన లింగాల సత్యనారాయణను శుక్రవారం తోటి ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిఎం కార్యాలయ ఉద్యోగి కృష్ణంరాజు మాట్లాడుతూ సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సెంటర్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ నిర్వహించిన నాలుగవ మహాసభలో మందమర్రి ఏరియా ఉపాధ్యక్షులుగా లింగాల సత్యనారాయణను నియమించినట్లు తెలిపారు. మందమర్రి ఏరియా సర్వే విభాగంలో సర్వే మజ్దూర్ గా పని చేస్తున్న లింగాల సత్యనారాయణ సేవలు ఆదర్శప్రాయం అని అన్నారు. ఉద్యోగుల ప్రతినిధిగా బాధ్యతలు నిర్వర్తిస్తూ, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్న సత్యనారాయణ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని కోరుతూ సర్వే విభాగ సిబ్బంది ఘనంగా శాలువలతో సన్మానించి జిఎం కార్యాలయంలో మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ లక్ష్మీ, సమ్మయ్య, రాజ్ కుమార్, తాజొద్దీన్, వివేక్ తదితరులు పాల్గొన్నారు..



## తెలంగాణ జాగృతి 'జనం బాట' కార్యక్రమ పోస్టర్ ఆవిష్కరణ

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, కల్వకుంట్ల కవిత రాజన్న సిరిసిల్ల జిల్లా పర్యటన సందర్భంగా ఈ నెల 6, 7 తేదీల్లో జిల్లాలో నిర్వహించనున్న తెలంగాణ జాగృతి 'జనం బాట' కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను రోజున శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు మరియు జిల్లా నాయకులు మాట్లాడుతూ 'జనం బాట' కార్యక్రమం ద్వారా ప్రజల మధ్యకు వెళ్లి వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని, వాటి పరిష్కారానికి కృషి చేయడమే లక్ష్యమని తెలిపారు. మహిళల సాధికారత, సామాజిక న్యాయం, తెలంగాణ సంస్కృతి పరిరక్షణ వంటి అంశాలపై ఈ కార్యక్రమంలో ప్రజలతో విస్తృతంగా చర్చ జరగనుందని పేర్కొన్నారు. కల్వకుంట్ల కవిత పర్యటనతో రాజన్న సిరిసిల్ల జిల్లాలో ప్రజల్లో నూతన ఉత్సాహం నెలకొందని, 'జనం బాట' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రటరీ నరేష్ ప్రజావతి, జిల్లా నాయకులు పూసల వినయ్ కుమార్, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు మంద అనిల్ కుమార్ ఉప అధ్యక్షులు గర్రెపెల్లి సాయి కుమార్ మరియు జనరల్ సెక్రెటరీ బూర శ్రీకాంత్, జాగృతి ఆటో యూనియన్ ప్రెసిడెంట్ విరభాత్తినీ రమేష్ తంగల్లపల్లి మండల అధ్యక్షులు కందుకూరి రామగౌడ్ తంగలపల్లి నాగరాజు చింతకుంట రంజిత్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారుు..



## సైబర్ క్రైం పట్ల అవగాహన కలిగించే ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్ కార్యక్రమం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

వేములవాడ రూరల్ మండల గ్రామాలలో అవగాహన ఎస్ఐ వెంకట్రాజం గ్రామాలలో సైబర్ మీద అవగాహన కోసం పోస్టర్ల అంటివేత రాజన్న సిరిసిల్ల జిల్లా లో సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు తెలంగాణా సైబర్ క్రైమ్ వారి ఆధ్వర్యంలో ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్ కార్యక్రమం లో భాగంగా పోస్టర్ల తో అవగాహన,ఈ సందర్భంగా వేములవాడ రూరల్ సైబర్ వారియర్ కానిస్టేబుల్ రాజశేఖర్ మండలం లోని వట్టెమూల ఫాజుల్ నగర్ తూర్కాషి నగర్ నమిలిగు ండుపల్లి నూకలమర్రి చెక్కపల్లి మరియు ఎదురుగట్ల గ్రామాలలో వ్యాపార సంస్థలు, బస్టాండ్ కూడళ్ళు పాఠశాలలు షాపింగ్ మాల్స్, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో సైబర్ క్రైం నివారణపై పోస్టర్లను అంటించారు. ఈ సందర్భంగా వేములవాడ రూరల్ ఎస్ ఈ వెంకట్రాజం మాట్లాడుతూ ఏపీకే ఫైల్స్ స్కామ్ ప్రస్తుతం అధికంగా జరుగుతుంది అని ఎవరు కూడా ఏపీకే ఫైల్స్ ఇన్స్టాల్ చేసుకోవద్దు అని ఆన్‌లైన్ మోసాలు, ఫోన్ కాల్స్ ద్వారా జరిగే మోసాలు, నకిలీ లింకులు, ఓటీపీ దుర్వినియోగం వంటి వాటిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తెలియని లింకులపై క్లిక్ చేయకూడదని, వ్యక్తిగత వివరాలు ఎవరికీ తెలియజేయకూడదని తెలిపారు. సైబర్ నేరాలకు గురైన వెంటనే 1930 హెల్ప్‌లైన్ నంబర్‌కు ఫోన్ చేయాలని, లేదా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. సైబర్ క్రైం నివారణలో ప్రజల సహకారం ఎంతో అవసరమని, ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉంటే మోసాలను అరికట్టవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ కానిస్టేబుల్ రాజశేఖర్, వినయ్ కుమార్, స్థానికులు పాల్గొన్నారు.









## సావిత్రి బాయి పూలే 195వ జయంతి సందర్భంగా మహిళా ఉపాధ్యాయులను సన్మానించిన మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

సావిత్రి బాయి పూలే తన 17 ఏళ్ల వయస్సులోనే బాలికల కొరకు ప్రత్యేకంగా పాఠశాల ఏర్పాటు చేశారు తన భర్త జ్యోతీరావు పూలే సహకారంతో ఆమె చదువు కోవడమే కాకుండా బాలికల చదువు కోసం పోరాటం చేశారు స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిదేశంలోనే తొలి బాలికల పాఠశాల ప్రారంభించి బాల్య వివాహాలపై అలు పెరుగని పోరాటం చేసిన మహోన్నత వ్యక్తి సంఘ సంస్కర్త శ్రీమతి సావిత్రి బాయి పూలే జయంతిని తెలంగాణ ప్రభుత్వం జనవరి 3న అధికారికంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవం ప్రకటించిన సందర్భంగా విద్యార్థినీ విద్యార్థుల భవిషత్తుకు తమవంతుగా విద్యాబుద్ధులు నేర్పుతున్న మహిళా టీచర్లను ఈ సందర్భంగా సన్మానించలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వ బాలికల పాఠశాలలో పనిచేసే మహిళా ఉపాధ్యాయులను మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సత్కరించి జ్ఞాపిక అందజేయడం జరిగిందని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ తెలియజేశారు. ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ మాట్లాడుతూ విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పడమే కాక విద్యార్థినీ విద్యార్థులు చెడు మార్గాల్లో ప్రయా ణించకుండా సక్రమ మార్గంలో పయనించేలా పలు సూచనలు చేస్తూ మంచిబాటలో పయనించేలా కృషి చేస్తున్న ఉపాధ్యాయుల పాత్ర గొప్పదని ఈ సందర్భంగా ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు అభినందనలు తెలియ జేస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.బన్నాజితో పాటు పాఠశాల సిబ్బంది మరియూ ట్రస్టు సభ్యులు మధు మహేష్, వొద్యాల వేణు, మహమ్మద్ అబ్దుల్ రఫీక్ సగ్గు రాహుల్ పసుల శ్రీనివాస్ అన్నం నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.





## వేములవాడ పట్టణంలో పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

కరీంనగర్ గణాంక శాఖ అధికారి గుర్రం శ్రీనివాస్ గౌడ్ రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే చేస్తున్న కరీంనగర్ గణాంక శాఖ అధికారి గుర్రం శ్రీనివాస్ గౌడ్. జాతీయ గణాంక శాఖ 2026వ సంవత్సరానికి గాను ప్రజల ఉపాధి స్థితిగతులపై పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే నిర్వహిస్తున్న సర్వేల్లో భాగంగా వేములవాడ పట్టణంలో గణాంక శాఖ అధికారి గుర్రం శ్రీనివాస్ గౌడ్ సర్వే నిర్వహించారు .ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా పట్టణాలు గ్రామాలను ఎంపిక చేసుకుని ప్రజల ఉపాధి స్థితిగతులపై సర్వేలో భాగంగా మొదట సాధారణ వివరాలతో సర్వే చేసిన అనంతరం ట్యాబ్ ద్వారా గ్రామంలో కొన్ని కుటుంబాలను ఎంపిక చేసి మూడు నెలల పాటు నెలకు ఒకసారి పూర్తి సర్వే చేసి ప్రత్యేక ట్యాబ్లో వివరాలు నమోదు చేస్తామని గుర్రం శ్రీనివాస్ గౌడ్ తెలిపారు తొలి విడతలో కుటుంబ యజమాని పేరు సభ్యులు వారి విద్యా అర్హతల గురించి చదువు మానేసిన ఉన్నత చదువులు వృత్తివిద్య కోర్సులు ఉద్యోగం స్వయం ఉపాధి వివరాలు రోజువారి కూలీ అయితే వారంలో ఏ పని చేశారో ఎన్ని గంటలు పని చేశారో ఎంత వేతనం పొందారో వివరాలతో పాటు మహిళలు స్వయం ఉపాధి పొందే వాళ్ళు అయితే వారి ఆదాయ వివరాలను కూడా నమోదు చేసుకుంటామని గుర్రం శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గణాంకశాఖ అధికారి గుర్రం శ్రీనివాస్ గౌడ్ వేములవాడ మున్సిపల్ కమిషనర్ అన్వేష్ మున్సిపల్ మేనేజర్ సంపత్ రెడ్డి ఎంపీఎస్ఓ తిరుపతి మున్సిపల్ బిల్ కలెక్టర్ జగదీష్ మరియు మున్సిపల్ మెప్మా సెక్షన్ సిబ్బంది జ్యోతి మరియు భూదేవి మున్సిపల్ సిబ్బంది ఖలీల్ మరియు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు







## చదువుల తల్లి సావిత్రీబాయి పూలే 195 వ జయంతి సందర్భంగా బీసీ సాధికారిత సంఘం ఘన నివాళులు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

స్త్రీ జాతి ఔన్నత్యం కోసం,స్త్రీ విద్య కోసం జీవితాన్ని ధారపోసిన మహనీయురాలు సావిత్రీబాయి పూలే.. పోలాస నరేందర్ ఇంచార్జ్ బీసీ సాధికారిత సంఘం ఉత్తర తెలంగాణ జిల్లాలుచదువుల తల్లి సావిత్రీ బాయి పూలే 194వ జయంతి సందర్భంగా నేడు వేములవాడ పట్టణం లోని ఉత్తర తెలంగాణ జిల్లాలకు చెందిన బీసీ సాధికారిత సంఘం కార్యాలయం లో సావిత్రీ బాయి పూలే చిత్ర పటానికి పూల మాలలు వేసి,బీసీ సాధికారిత సంఘం నేతలు ఘనంగా నివాళులు అర్పించి,పండ్ల పంపిణీ చేశారు. పొలాస నరేందర్ బీసీ సాధికారిత సంఘం ఉత్తర తెలంగాణ జిల్లాల ఇంచార్జ్ మాట్లాడుతూ చదువులతల్లి సావిత్రి బాయి పూలే స్త్రీ విద్యకోసం తన జీవితాన్ని ధారపోసిన మహనీయురాలు సావిత్రీబాయి పూలే ని, స్త్రీ జాతి ఔన్నత్యం కోసం అణచివేతకు గురైన కులాల స్వేచ్ఛ కోసం చేసిన త్యాగాలు మరువలేనివని,మహిళా సాధికారిత కోసం సావిత్రీబాయి పూలే ఎంతగానో శ్రమించారని, భారత దేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు కావడం మహిళలే కాకుండా , ఈ దేశం గర్వించదగ్గ విషయమని అన్నారు మహిళలు వంటింటికే పరిమితం కాకుండా విద్యను అభ్యసించాలని పురుషులతో సమానంగా ఉద్యోగాలు చేయాలని, రాజకీయంగా రాణించాలని, అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో ఎన్నో విధాలుగా ప్రయత్నాలు చేసిన గొప్ప వ్యక్తి సావిత్రీబాయి పూలే అని పొలాస నరేందర్ కొనియాడారు. ఇల్లందుల వెంకటేష్ ప్రధాన కార్యదర్శి బీసీ సాధికారిత సంఘం వేములవాడ మాట్లాడుతూ,నాటి సావిత్రీ బాయి పూలే కృషే,నేడు మహిళలు అన్ని రంగాలలో ముందుకు వెళ్తున్నారన్నారు. ముఖ్యంగా ప్రభుత్వాలు మహిళలకు రాజకీయాల్లో రిజర్వేషన్లు, విద్యా, ఉద్యోగాలలో సరియైన ప్రాతినిథ్యం కల్పించడంతో పాటుగా మహిళలకు ప్రత్యేకముగా విశ్వవిద్యాలయాలు,డిగ్రీ కాలేజీలు జూనియర్ కళాశాలలు, గురుకుల పాటశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలలు వంటి సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరుగుచుందేనని, పురుషులతో సమానంగా స్త్రీలు అన్ని రంగాల్లో ముందుకెళ్తున్నారని అందుకు చాల గర్వంగా ఉందని వెంకటేష్ అన్నారు. కార్యక్రమంలో బీసీ సాధికారిత సంఘం నేతలు ఉయ్యాల బూమయ్య గౌడ్, కురగాయాల మల్లేశం,చేను హేలపతి, ముద్రకొల నర్సయ్య, కొరుదాల తిరుపతి,తీగల హరీష్, జవ్వాజి బాలరాజు, అన్నార పుఇస్తారి,బుర్ర లక్ష్మి రాజం, దుండ్ర లింగమూర్తి, మహేందర్,నాంపల్లి రాజు ఒడ్డేర జంపయ్య,అర్బన్ కాలని అనిల్ విన్నారపు దేవయ్య, ముద్రకొల అనిల్ కె ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.







## బిజెపి వేములవాడ రూరల్ ఆధ్వర్యంలో సంజయ్ జన్మదిన సందర్భంగా మోడీ గిఫ్ట్ సైకిల్ పంపిణీ కార్యక్రమం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

బీజేపీ వేములవాడ రూరల్ మండలా ధ్యక్షులు బూరుగుపల్లి పరమేష్ ముఖ్య అతిథిగా రాష్ట్ర బీజేపీ సీనియర్ నాయకులు ప్రతాప రామక్రిష్ణ భారతీయ జనతా పార్టీ వేములవాడ రూరల్ మండల అధ్యక్షులు బూరుగుపల్లి పరమేష్ ఆధ్వర్యంలో మర్రి పల్లి గ్రామంలోన్నీగ్రానూ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థిని విద్యార్థుల కు గౌరవనీయులు కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ అన్న మోడీ గిఫ్ట్"గా అందజేస్తున్నలి సైకిల్ పంపిణీ కార్యక్రమలో ముఖ్యఅతిథిగా రాజన్న సిరిసిల్ల జిల్లా భాజపా మాజీ అధ్యక్షులు పెద్దలు ప్రతాప రామకృష్ణ చేతుల మీదుగా సైకిల్ పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో సంజయ్ ఏరియా హాస్పిటల్ కి 1.5 కోట్ల నిధులను మంజూరు చేసిన విషయాన్ని గుర్తుచేస్తూ ఎలక్షన్ వరకే పార్టీలు అని గ్రామాభివృద్ధికి అన్ని పార్టీలు కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మరిపెల్లి గ్రామ సర్పంచ్ లాస్య ప్రనీత్ నాగయ్య పల్లి గ్రామ సర్పంచ్ మల్లేశం మాజీ సర్పంచ్ కటకం మల్లేశం ఉపసర్పంచ్లు వార్డు మెంబర్లు మాజీ ఎంపీపీ బండ మల్లేశం మండల ఇంచార్జి గోపు బాలరాజు ప్రధాన కార్యదర్శి తోట శేఖర్ కార్యదర్శి గుమ్మడి శ్రీనివాస్ బూత్ అధ్యక్షులు లక్కం తిరుపతి మారం రాజేందర్ ఆవునూరి తిరుపతి శక్తి కేంద్రం ప్రభారీ గోపు ప్రవీణ్ సీనియర్ నాయకులు చేట్టిపల్లి రవి కిషోర్ రాచర్ల రాజు నేదూరి లక్ష్మణ్ గ్రామ ప్రజలు వెంకటేష్ దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.





## శాత్రాజుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకలు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శాత్రాజుపల్లి లో సావిత్రిబాయి పూలే జన్మదినం సందర్భంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం ఎంతో మంచి పరిణామం. సావిత్రిబాయి పూలే జీవిత చరిత్ర వారు చేసిన త్యాగాలు ఈ సందర్భంగా గుర్తు చేసుకోవడం జరిగింది. ప్రధానోపాధ్యాయులు వై. శ్రీనివాస్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే జీవితం ఎందరో మహిళా మణులకు స్ఫూర్తిదాయకంగా నిలిచిందని కొనియాడారు. మొట్టమొదటి ఉపాధ్యాయురాలిగా పనిచేసి అణగారిన వర్గాల్లో ఆత్మస్థైర్యాన్ని నింపిందని కొనియాడారు. ఈ సందర్భంగా పాఠశాలలో పనిచేస్తున్న మహిళ ఉపాధ్యాయునులు సిహెచ్ జీవనజ్యోతి మరియు మాధవి లత ని శాలువాలు పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం సదయ్య ఎస్.ఏ బయోసైన్స్, ఎల్ కిరణ్ కుమార్ ఫిజికల్ సైన్స్, టి. సత్యనారాయణ హిందీ, ఆర్. మల్లేష్ తెలుగు, బి. శ్రీనివాస్ మ్యాథ్స్, వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీ ఎల్. రవి మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 195 వ జయంతి

**- మానుపాటి రవి రాష్ట్ర ప్రధాన కార్యదర్శ ఆల్ ఇండియా ఎరుకల హక్కుల పోరాట సమితి**

**కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త**

భారత మహిళా చైతన్యానికి ఆద్యురాలు, చదువుల తల్లి సావిత్రిబాయి పూలే అజన్మాంతము తాడిత పీడిత జనాల అభ్యున్నతి కోసం భర్త జ్యోతిరావు పూలే తో కలిసి పరితపించారు.మన దేశంలో ఏ ఆడపిల్ల అయినా తమ గుండెల్లో పెట్టుకోవాల్సిన ఏకైక వ్యక్తి సావిత్రిబాయి పూలే ని. మన దేశంలో ఆడపిల్లల చరిత్ర, వర్తమానం,భవిష్యత్తును అక్షరాలతో వెలిగించిన జ్ఞాన జ్యోతి భారతదేశ మొట్టమొదటి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే ఎన్నో అవమానాలను ఎదుర్కొని, దాడులను ఎదుర్కొని, ఆడపిల్లలను బడిలోకి నడిపించారు అంటే ఆమె ఆ రోజుల్లో ఎంతో గుండె ధైర్యం గల ధీర వనిత అని చెప్పకనే చెప్పవచ్చును. ఈరోజుల్లో స్త్రీలు మగవారితో సమానంగా విద్యా ఉద్యోగాలలో పోటీపడి, అలాగే పార్లమెంటులో, అసెంబ్లీలలో మంత్రులుగా, రాష్ట్ర పతులుగా, దేశ ప్రధానిగా అయ్యారంటే మూల కారణం ఒకే ఒక ఏకైక వ్యక్తి మన చదువుల తల్లి సావిత్రిబాయి పూలే గ.. సావిత్రిబాయి పూలే 1831జనవరి 3న నేటి మహారాష్ట్రలోని నయగావ్ అనే గ్రామంలో జన్మించారు. సావిత్రిబాయి తొమ్మిదవ ఏటా, 12 ఏళ్ల జ్యోతిరావు పూలే తో 1840లో వివాహం జరిగింది. నిరక్షరాశులయిన సావిత్రిబాయికి భర్త జ్యోతిబాపూలే చదువు నేర్పించి మొదటి గురువు అయ్యారు. 1848లో భర్త జ్యోతిరావు పూలే తో కలిసి అణగారిన వర్గాల బాలికల కోసం పూణేలో కేవలం 9 మంది బాలికలతో మొదటి పాఠశాలను ప్రారంభించారు. ఆమె స్త్రీలకు చదువు చెపుతున్న క్రమంలో ఎన్నో అవమానాలను దాడులను ఎదుర్కొని మొక్కవోని ధైర్యంతో పాఠశాలలను ముందుకు నడిపిన ధీర వనిత సావిత్రిబాయి పూలే . 1852లో మహిళా సేవా మండల్ అనే మహిళా సంఘాన్ని ఏర్పాటు చేసి, లింగ సమస్యలతో పాటు కుల మత పితృస్వామ్య వ్యవస్థల అణచివేతకు వ్యతిరేకంగా సేవా మండల్ పోరాడింది. మూఢనమ్మకాలకు, సతీసహగమనానికి వ్యతిరేకంగా పోరాడారు,అలాగే



వితంతు పునర్వివాహాల కొరకు ఉద్యమించారు.

## ప్రభుత్వ అధికారుల పిల్లలు ప్రైవేట్ స్కూళ్లలో.పాశం అనిల్ కుమార్ సామాజిక కార్యకర్త ఆరోపణ

**కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త**

కరీంనగర్ పట్టణంలో అంబేద్కర్ భవన్లో మాట్లాడుతూ, ప్రభుత్వ ఉన్నత అధికారుల పిల్లలు కార్పొరేట్ పాఠశాలలో, కళాశాలలో చదవటం ఎంతవరకు న్యాయం అని చ మాట్లాడినారు. ప్రభుత్వం జీవో తీసుకురావాలి ప్రభుత్వ అధికారులకు లక్షల రూపాయలు జీతాలు ఉన్నప్పటికీ వాళ్ల పిల్లలు మాత్రం కార్పొరేట్ స్కూల్లో చదివించటం ఎక్కడ ఉంది, న్యాయమని ప్రశ్నించారు. ప్రభుత్వ అధికారుల పిల్లలు కూడా ప్రభుత్వ పాఠశాలలో కళాశాలలో చదవాలని ఆయన కోరారు. ప్రభుత్వం జీవో తీసుకురావాలని కోరుతున్నాడు.



## ఎమ్మెల్యే కృషితో పేదలకు 'సిఎంఆర్ఎఫ్' భరోసా.. 24 మందికి చెక్కుల పంపిణీ

**- ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆదేశాలతో చెక్కులు అందజేసిన మండల ప్రధాన కార్యదర్శి డివిటి కృష్ణయ్య**

**నీలగిరివార్త దివెల్లారెడ్డిప్రతినిధి**

నాగిరెడ్డిపేట మండలంలోని ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు అండగా నిలుస్తున్నారని మండల ప్రధాన కార్యదర్శి డివిటి కృష్ణయ్య అన్నారు. ఎమ్మెల్యే గారి ప్రత్యేక కృషితో మండలంలోని 13 గ్రామ పంచాయతీలకు సంబంధించి 24 మంది లబ్ధిదారులకు రూ. 5,79,500 విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులు మంజూరయ్యాయి.ఎమ్మెల్యే ఆదేశానుసారం, మండల అధ్యక్షుని అనుమతితో శనివారం మండల ప్రధాన కార్యదర్శి డివిటి కృష్ణయ్య ఆధ్వర్యంలో ఆయా గ్రామాల సర్పంచులు, గ్రామ పార్టీ అధ్యక్షులు మరియు సీనియర్ నాయకుల సమక్షంలో ఈ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా డివిటి కృష్ణయ్య మాట్లాడుతూ.. అనారోగ్యంతో ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొంది ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న వారికి ఈ సాయం గొప్ప ఊరటనిస్తుందని తెలిపారు. నియోజకవర్గ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు అహర్నిశలు కృషి చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.



# అక్కంపల్లి అభివృద్ధికి 'వెంకట్ గౌడ్' వెన్నుదన్ను.. పేదలకు అండగా నిలుస్తున్న సర్పంచ్

**- ఘనంగా ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ పాల్గొన్న మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దేవిటి కృష్ణయ్య**

**నీలగిరివార్త దివెల్లారెడ్డిప్రతినిధి**

అక్కంపల్లి గ్రామ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా, గ్రామాభివృద్ధిలో తనదైన ముద్ర వేస్తూ సర్పంచ్ వెంకట్ గౌడ్ ఆదర్శంగా నిలుస్తున్నారు. తాజాగా ఆయన ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను పంపిణీ చేశారు. మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దేవిటి కృష్ణయ్య సమక్షంలో ఈ కార్యక్రమం అత్యంత ఉత్సాహంగా జరిగింది.ప్రజా పక్షపాతిగా సర్పంచ్:ఈ సందర్భంగా దేవిటి కృష్ణయ్య మాట్లాడుతూ.. సర్పంచ్ వెంకట్ గౌడ్ కేవలం అభివృద్ధి పనులకే పరిమితం కాకుండా, గ్రామంలోని ప్రతి పేదవాడి కష్టంలో పాలుపంచుకుంటున్నారని కొనియాడారు. అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న వారి దరఖాస్తులను స్వయంగా పర్యవేక్షించి, ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు సహకారంతో త్వరితగతిన చెక్కులు మంజూరయ్యేలా కృషి చేయడం ఆయన చిత్తశుద్ధికి నిదర్శనమని



పేర్కొన్నారు.

## జనవరి 4న, ఉద్యమకారుల రిలే నిరాహార దీక్షలు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి తెలంగాణ ఉద్యమ కళకారుల ప్రధాన కార్యాలయం వేములవాడ నందు జరిగిన సమావేశంలో కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి మాట్లాడుతూ (ఒఖఫీ) తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కళాకారుల విభాగం పక్షాన ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ జనవరి 4 తేదీన ఆదివారం నుండి ఉద్యమకారుల రిలే నిరాహార దీక్షలు హైదరాబాద్ లోని జయశంకర్ సార్ ప్రాంగణం అల్వాల్ నందు ఉద్యమకారుల ఫోరం వ్యవస్థాపకులు రాష్ట్ర అధ్యక్షులు డా" చీమ శ్రీనివాస్ రావు గారి ఆధ్వర్యంలో ప్రారంభమగును ఉద్యమ కళాకారులు రచయితలు కవులు సాహితీవేత్తలు వివిధ జిల్లాల అధ్యక్షులు ఉపాధ్యక్షులు కన్వీనర్లు కో-కన్వీనర్లు బాధ్యతలు తీసుకొని దీక్ష శిబిరానికి హాజరై సంఘీభావాన్ని తెలుపాలని కోరుచున్నాము ఈ సమావేశంలో ఉత్తర తెలంగాణ కళాకారుల విభాగం కో-ఆర్డినేటర్ బొడ్డు రాములు గడ్డం సుధాకర్ వెన్నమల్ల వెంకటేష్ తదితర జిల్లాల ఇన్చార్జులు పాల్గొన్నారు.






## సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు: మౌలాన్ ఖేడ్‌లో ఘనంగా సర్పంచ్ పుట్ట చంద్రశేఖర్ ఆధ్వర్యంలో

**నీలగిరివార్త దివెల్లారెడ్డి ప్రతినిధి**

ఎల్లారెడ్డి మండల కేంద్రంలోని మౌలాన్ ఖేడ్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సావిత్రిబాయి పూలే 195వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బేల, ఉపాధ్యాయులు సాయి కిరణ్ గార్లు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భారతదేశ మొట్టమొదటి ఉపాధ్యాయురాలిగా, గొప్ప సంఘసంస్కర్తగా మరియు రచయిత్రిగా ఆమె చేసిన సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. ఘనంగా సన్మానం:ఈ వేడుకల్లో భాగంగా సమాజ సేవలో భాగస్వాములవుతున్న మహిళలు అంగన్వాడీ ఉపాధ్యాయురాలు మంజుల, సహాయకురాలు సుశీల, మధ్యాహ్న భోజన కార్మికురాలు హేమలత, పాఠశాల విద్యా కమిటీ అధ్యక్షురాలు రుక్మావను ఘనంగా సన్మానించారు.పాల్గొన్న ప్రముఖులు:కార్యక్రమంలో నూతనంగా ఎన్నుకోబడ్డ గ్రామ సర్పంచ్ పుట్ల చంద్రశేఖర్, ఉపసర్పంచ్ కుసులకంటి పర్వయ్య, వార్డు సభ్యులు బి.గంగమణి, జి.పోచయ్య, ఎమ్.పోచయ్య, పి.సంగమని, కె.సాయిలు పాల్గొన్నారు. అలాగే మాజీ సర్పంచ్ కుమారుడు కాశిరాం, ఉపసర్పంచ్ యాదయ్య మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని సావిత్రి బాయి పూలేకు నివాళులు అర్పించారు.





# రైతులకు కొత్త పాస్ పుస్తకాలు పంపిణీ

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

కొవ్వూరు : రైతులకు మరింత మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు తెలిపారు. కొవ్వూరు మండలం ధర్మవరం గ్రామంలో భూ సర్వే పూర్తైన అనంతరం అర్హులైన రైతులకు రాష్ట్ర రాజముద్రతో కొత్తపట్టాదారు పాస్‌పుస్తకాలను ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు రైతులకు పాస్ పుస్తకాలు పంపిణీ చేశారు. ధర్మవరం గ్రామంలో శనివారం రెవెన్యూ సభ నిర్వహించారు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రైతులకు భూమిపై స్పష్టమైన హక్కులు కల్పించడమే లక్ష్యంగా ఆధునిక సాంకేతికతతో భూ సర్వేలు నిర్వహిస్తోందన్నారు. భూ కొలతలు, సరిహద్దుల నిర్ధారణ సాంకేతిక పరిజ్ఞానంతో చేపట్టడం వల్ల దశాబ్దాలుగా కొనసాగుతున్న భూ వివాదాలకు పరిష్కారం లభిస్తోందని తెలిపారు. గతంలో భూ పట్టాదారు పాస్‌పుస్తకాల్లో వ్యక్తిగత ఫోటోలు ముద్రించడం జరిగిందని, ప్రస్తుతం ఆ విధానాన్ని మార్చి రాజ్యాంగబద్ధంగా రాజముద్రతో పాస్‌పుస్తకాలు జారీ చేస్తున్నామని చెప్పారు. దీంతో రైతుల్లో నమ్మకం పెరిగిందన్నారు. పట్టా పుస్తకాలు అందడంతో రైతులు బ్యాంకు రుణాలు, ప్రభుత్వ పథకాలు, బీమా సౌకర్యాలను సులభంగా పొందగలుగుతున్నారని పేర్కొన్నారు. రైతు సంక్షేమమే కేంద్రబిందువుగా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటోందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. తహసీల్దార్ దుర్గారావు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 9 వ తేదీ వరకు ప్రతి గ్రామం లో షెడ్యూల్ ప్రకారం గ్రామ సభలు ద్వారా పాస్ పుస్తకాలను అందిస్తామని తెలియజేశారు.



అనంతరం ధర్మవరం గ్రామానికి చెందిన కోరశిఖ సత్యనారాయణ అనువారికి ఎంజి ఎన్ఆర్ఈజీఎస్ పథకంలో రూ. 2.00 లక్షలతో మంజూరైన గోకులం షెడ్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టూమెన్ కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి కంతమణి రామకృష్ణ జడ్పిటిసి , బొంతా వెంకట లక్ష్మీ సర్పంచ్, నాగమణి కాపవరం సొసైటీ అధ్యక్షులు సుంకర సత్తిబాబు కొవ్వూరు మండల టిడిపి వైస్ ప్రెసిడెంట్ ఏరుబంటి వెంకట్రావు వెంపాటి యుగంధర్ , ముళ్ళపూడి కాశీ , చింతపల్లి సతీష్ , కుందుల మోహన సురేంద్ర , , కాపకాయన సతీష్, చావా శ్రీనివాస్ యాళ్ళ పొచారావు జొన్నకూటి మధు , జొన్నకూటి శ్రీను , కుందుల సూర్యారావు , , యమనమదల శివ రామ కృష్ణ రెవిన్యూ సచివాలయం సిబ్బంది కూటమ నాయకులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి ఎస్సై

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

కొవ్వూరు సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కొవ్వూరు రూరల్ ఎస్సై శ్రీహరి అన్నారు కొవ్వూరుమండలం ధర్మవరం గ్రామంలో శనివారం కొవ్వూరు రూరల్ ఎస్సై కె శ్రీహరి గ్రామ ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎస్ఐ శ్రీహరి మాట్లాడుతూ అసాంఘిక చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు ఎవరైనా నిర్వహిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని అపరిచిత వ్యక్తులకు ఓటిపి ఆధార్ వివరాలు తెలియజేయవద్దని గ్రామంలో ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు జరిగిన తన దృష్టికి తీసుకురావాలని ఆయన తెలియజేశారు.



## మాలపల్లి ఆంజనేయ స్వామి గుడి గోపురానికి లక్ష రూపాయలు విరాళం

మంత్రాలయం, డిసెంబర్ జనవరి 3 (నీలగిరి వార్త)

మంత్రాలయంమండల పరిధిలోని మాలపల్లి గ్రామంలో ఉన్న శ్రీ ఆంజనేయ స్వామి గుడి గోపురానికి అదే గ్రామానికి చెందిన పెద్దలు సత్యనారాయణ రెడ్డి, రాఘవేనమ్మ దంపతులు లక్ష రూపాయలు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఆంజనేయ స్వామి గుడి నిర్మాణం పనులు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా గ్రామ ప్రజలు కోరిక మేరకు నిర్మాణ పనులు గుడి గోపురానికి లక్ష రూపాయలు విరాళం ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.



## బొల్లారం గ్రామంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ: ఆపదలో ఉన్నవారికి అండగా ప్రభుత్వం

నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిది

పేద ప్రజల ఆరోగ్య భద్రతకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) నిరుపేదలకు వరమని బొల్లారం సర్పంచ్ ప్రభు గౌడ్ కొనియాడారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు మరియు మండల పార్టీ అధ్యక్షులు శ్రీధర్ గౌడ్ ఆదేశాల మేరకు, బొల్లారం గ్రామంలో శనివారం లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ప్రభు గౌడ్ మండల ప్రధాన కార్యదర్శి డివిడి కృష్ణయ్య ముఖ్య అతిథులుగా పాల్గొని లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. వార్త ముఖ్యాం శాలు: లి ప్రభుత్వ చేయూత: అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన నిరుపేద కుటుంబాలకు ఆర్థిక వెసులుబాటు కల్పించేందుకు ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని నాయకులు తెలిపారు. లి కార్యకర్తల కృషి: ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో మండల నాయకత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని శ్రీధర్ గౌడ్ పేర్కొన్నారు. లి సర్పంచ్ హర్షం: గ్రామంలోని అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తామని సర్పంచ్ ప్రభు గౌడ్ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు



సభ్యులు, గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. లబ్ధిదారులు తమకు ఆర్థిక సాయం అందించినందుకు ఎమ్మెల్యేకి మరియు స్థానిక నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆర్టీసీ డోర్ డెలివరీ సర్వీస్ పై అవగాహన ర్యాలీ

కొవ్వురు నీలగిరి వార్తప్రతినిధి

కొవ్వూరు పట్టణంలో శనివారం ఆర్టీసీ డోర్ డెలివరీ పై ఆర్టీసీ డిపో మేనేజర్ నాయక్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. డిపో మేనేజర్ నాయక్ మాట్లాడుతూ 10 కిలోమీటర్ల పరిధిలో 50 కేజీల వరకు ఇంటికి చేరవేస్తామని రాష్ట్రంలో 80 పట్టణాలలో ఈ కార్గో సేవలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ట్రాకింగ్ సిస్టం ద్వారా వినియోదారులు తమ పార్సిల్ ఎక్కడుందో తెలుసుకోవచ్చు అని వివరించారు ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.




## ఛత్తీస్‌గడ్‌లో మరో భారీ ఎన్‌కౌంటర్

### - ఎదురు కాల్పుల్లో 12మంది నక్సల్స్ హతం

రాయపూర్,జనవరి3 నీలగిరి వార్తా ప్రతినిధి

ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లాలో మరో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. శనివారం మావోయిస్టులకు, భద్రతా బలగాలకు మధ్య ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఘటనలో 12 మంది మావోయిస్టులు తమ ప్రాణాలు కోల్పోయారని పోలీసులు వెల్లడించారు. మృతుల్లో కొంటా ఏరియా కమిటీ కార్యదర్శి మంగడు ఉన్నారు. ఘటనా స్థలం నుంచి ఏకే-47, ఇన్సాస్ రైఫిల్స్, ఇతర ఆయుధాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. మరో ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మృతి చెందారు. మావోయిస్టుల ఏరివేతలో భాగంగా కిష్టారం పోలీసు స్టేషన్ పరిధిలో శుక్రవారం సాయంత్రం సుక్మా జిల్లా రిజర్వ్ గార్డ్ సెర్చ్ ఆపరేషన్‌ను ప్రారంభించింది. ఈ క్రమంలో పామ్లూరు గ్రామం సమీపంలో ఇరువర్గాల మధ్య ఎదురుకాల్పులు మొదలయ్యాయి. ఈ ఘటనలో మొత్తం 12 మంది మావోయిస్టులు ప్రాణాలు కోల్పోగా.. మంగడు మినహా మిగతా వారి వివరాలు వెల్లడికావాల్సి ఉంది. మరోవైపు.. బీజాపూర్ జిల్లాలో జరిగిన మరో ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మావోయిస్టులు చనిపోయారు. ఈ ఎదురుకాల్పులు ఇంకా కొనసాగుతున్నాయని అధికారులు వెల్లడించారు. కాగా.. గత ఏడాది జరిగిన వేర్వేరు ఎన్‌కౌంటర్లలో 285 మందికిపైగా మావోయిస్టులు మృతి చెందారు ఛత్తీస్‌గఢ్‌లో శనివారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో 12 మంది నక్సల్స్ మృతి చెందినట్టు తెలుస్తోంది. సుక్మా జిల్లాలో తెల్లవారుజామున ఈ ఎన్‌కౌంటర్ జరిగింది. ఆ ప్రాంతంలో భద్రతా దళాలు భారీ స్థాయిలో ఆయుధాలను కూడా స్వాధీనం చేసుకున్నాయి. నక్సలైట్ల సంచారం ఉన్నట్టు సమాచారం అందడటంతో జిల్లాకు చెందిన రిజర్వ్ గార్డ్ పోలీసుల బృందం ఈ తెల్లవారుజామున రంగంలోకి దిగింది. ఈ క్రమంలోనే నక్సల్స్, పోలీసుల మధ్య ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. జాతీయ మీడియా కథనాల ప్రకారం, ప్రస్తుతం ఆ ప్రాంతంలో కాల్పులు కొనసాగుతున్నాయి

## రోడ్డు భద్రత ప్రమాణాలు పాటించాలి

కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి

కొవ్వూరు డ్రైవర్లు విధిగా ట్రాఫిక్ రూల్ పాటించాలని వారికి కండక్టర్లు అండగ ఉండి వారి వంతు సహాయం అందించాలని మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ శివప్రసాద్ అన్నారు. జాతీయ రహదారి భద్రతా మహోత్సవాలు కొవ్వూరు ఆర్టీసీ డిపో గ్యారేజ్ ఆవరణలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్ టి ఓ శివప్రసాద్ డిపో మేనేజర్ నాయక్ హాజరయ్యారు. ఆర్ టి ఓ శివప్రసాద్ మాట్లాడుతూ రాత్రి సమయంలో డ్రైవర్లు ఓవర్ స్పీడ్ వెళ్లవద్దని ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయవద్దని ప్రయాణికులకు సహకరించాలని రోడ్డు భద్రత రూల్స్ ప్రతి డ్రైవరు పాటించాలని ఆయన తెలియజేశారు. డిపో మేనేజర్ నాయక్ మాట్లాడుతూ గ్యారేజీ సిబ్బంది మెరికైనా మెయింటినెన్స్ ద్వారా బస్సులకు బ్రేక్ డౌన్స్ లేకుండా చూడాలని చూసించారు డ్రైవర్లు రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ మంచి డ్రైవింగ్ నైపుణ్యాలను అలవర్చుకోవాలని సెల్ ఫోన్ మాట్లాడుతూ మరియు మత్తు పానీయాలు సేవించి డ్రైవింగ్ చేయరాదని తెలియజేశారు డ్రైవర్లు భద్రత దృష్ట్యా డ్రైవర్లకు మెడికల్ చెకప్ చేయించడం జరుగుతుందని జాతీయ రహదారి భద్రతా మహోత్సవాలు ఈనెల 30 తారీకు వరకు జరుగుతాయని తెలియజేశారు ఈ కార్యక్రమంలో డ్రైవర్లు కండక్టర్లు గ్యారేజీ ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.




## గోకులం షెడ్ ప్రారంభం మరియు సీసీ రోడ్ శంకుస్థాపన

కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి

తాళ్లపూడి మండలం పోచవరం గ్రామంలో ఎంఆర్ఈజీఎస్ పథకంలో మంజూరైన అంచనా విలువ రూ. 6 లక్షలతో నిర్మించే సీసీ రోడ్ కు శంకుస్థాపన చేశారు అనంతరం గోకులం షెడ్ ప్రారంభించిన శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు శాసనసభ్యులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అభివృద్ధికి సంక్షేమం ప్రజలకు అందించడమే లక్ష్యంగా పనిచేస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో అనపర్తి ప్రసాద్ , చలపాటి ప్రకాష్ నామన పరమేశ్వరరావు ఇందుగుల రామకృష్ణ , నీరుకొండ రమేష్ కూచిపూడి గణపతి అన్నమరెడ్డి రమణ , కొప్పాక జవహర్ , తిగిరిపల్లి కనకరత్నం కూటమి నాయకులు పాల్గొన్నారు.



## బంగ్లాలో ఆగని దాడులు

### - వరుస దాడుల్లో హిందువుల హతం

### - తాజాగా మరో హిందూ వ్యాపారి మృతి

ఢాకా,జనవరి3 నీలగిరి వార్తా ప్రతినిధి

బంగ్లాదేశ్‌లో మరో హిందువు బలయ్యాడు..వరుస దాడులతో హిందువులు భయాందోళనలకు గురవుతున్నారు.బంగ్లాదేశ్ లో మరికొన్ని రోజుల్లో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో.. వరుసగా హిందువులు ప్రాణాలు కోల్పోవడం ఆందోళన రేకెత్తిస్తోంది. ఇటీవల ఖోకన్ చంద్ర దాస్(50) అనే వ్యాపారిపై కొందరు దుండగులు దాడి చేసి.. నిప్పంటించిన సంగతి తెలిసిందే. వారి నుంచి తప్పించుకునేందుకు నాడు చెరువులో దూకిన ఆయన.. తాజాగా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు. ఈ మేరకు స్థానిక మీడియాలో కథనాలు వస్తున్నాయి. చంద్రదాస్ క్యూర్‌బంగా బజార్‌లో ఔషధాలు, మొబైల్ బ్యాంకింగ్ వ్యాపారం చేస్తున్నారు. ఇటీవల దుకాణాన్ని మూసి ఆటోలో ఇంటికి బయలుదేరగా.. మార్గమధ్యలో కొందరు దుండగులు ఆటోను ఆపారు. పదునైన ఆయుధాలతో చంద్రదాస్‌పై దాడి చేశారు. అనంతరం ఆయన తలపై పెట్రోల్ పోసి నిప్పంటించారు. వారి నుంచి తప్పించుకునేందుకు రోడ్డు పక్కనే ఉన్న చెరువులోకి దూకేశారు. తర్వాత స్థానికులు ఆయనను కాపాడి.. ఆస్పత్రికి తరలించారు. తమకు శత్రువులు ఎవరూ లేరని, ఆయనపై ఎందుకు దాడి చేశారో తెలియదని ఖోకన్ భార్య సీమా దాస్ పేర్కొన్నారు. విద్యార్థి నాయకుడు ఉస్మాన్ హాదీ హత్యతో దేశంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే దీపూదాస్ హత్య జరిగింది.




# మన శంకరవరప్రసాద్ గారు పోస్టర్ విడుదల

మెగాస్టార్ చిరంజీవి అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నచిత్రం 'మన శంకరవరప్రసాద్ గారు'. సంక్రాంతికి వస్తున్నాం వంటి బ్లాక్ బస్టర్ తర్వాత అనిల్ రావిపూడి దర్శకత్వంలో ఈ సినిమా రాబోతుండగా.. మెగాస్టార్ చిరంజీవి, నయనతార ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. విక్టరీ వెంకటేశ్ కీలక పాత్రలో కనిపించబోతున్నాడు. ఈ చిత్రం సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. దీంతో వరుసగా ప్రమోషన్స్‌లో పాల్గొంటుంది చిత్రయూనిట్. ఇప్పటికే పాటలను విడుదల చేసిన చిత్రయూనిట్.. జనవరి 4న ట్రైలర్‌ను విడుదల చేయబోతున్నట్లు ప్రకటించింది. అయితే తాజాగా ఈ సినిమా విడుదలకు ఇంకా 9 రోజులు ఉందని తెలుపుతూ కౌంట్‌డౌన్ పోస్టర్‌ను పంచుకుంది. ఈ పోస్టర్‌లో చిరంజీవితో పాటు అమృతం ఫేమ్ హర్షవర్ధన్, హీరోయిన్ కేథరిన్, అభినవ్ గోమఠం ఉన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా శుభాకాంక్షలు చెబుతూ, ఇప్పటికే కొత్త సినిమాలకు సంబంధించి పోస్టర్లు విడుదలయ్యాయి. ఆ పరంపర ఇంకా కొనసాగుతోంది. తాజాగా వివిధ సినిమాలకు సంబంధించి పోస్టర్లను ఆయా చిత్ర బృందాలు పంచుకున్నాయి. ఇందులో హర్షవర్ధన్, కేథరిన్, అభినవ గోమఠం తదితరులు చిరంజీవి వెనక నిలబడి ఉన్నారు. మరోవైపు ఓవర్సీస్‌లో టికెట్ బుకింగ్స్ ఓపెన్ అయ్యాయి. యూఎస్‌లో ఇప్పటికే 5వేలకు పైగా టికెట్లు విక్రయమయ్యాయి. సినిమా విడుదలకు 9 రోజుల సమయం మాత్రమే ఉండటంతో ఏపీ, తెలంగాణలోని వివిధ ప్రాంతాల్లో ప్రచార కార్యక్రమాలు చేయనున్నారు. జనవరి 3న రాజమహేంద్రవరంలో మొదలయ్యే ప్రచారం తిరుపతి, నెల్లూరు, విశాఖ, హైదరాబాద్, తాడేపల్లిగూడెం, అనంతపురం, వరంగల్, బెంగళూరుల్లో జరగనుంది. వీటిలోని కొన్ని వేదికల్లో చిరంజీవి పాల్గొంటారని సమాచారం. తిరుపతిలో ట్రైలర్‌ను విడుదల చేయనున్నారు. దీని రన్‌టైమ్ 2 నిమిషాల 30 సెకన్లుగా అనిల్ రావిపూడి తెలిపారు.

# నటనపై ఆసక్తి లేదన్న దర్శకుడు

## అలాంటి గ్రాప్‌లో పడనన్న అనిల్ రావిపూడి



ఫిల్మ్ ఇండస్ట్రీలో హీరోలు కావాలనుకుని ఇండస్ట్రీకి వచ్చి దర్శకులుగా స్థిరపడినవారు ఉన్నట్లే, దర్శకత్వ రంగంలోకి వచ్చి హీరోలుగా మారిన ఉదాహరణలూ ఉన్నాయి. నాని, రాజ్ తరుణ్ లాంటి వారు అసిస్టెంట్ డైరెక్టర్లుగా పని చేసి తర్వాత హీరోలుగా సక్సెస్ సాధించారు. మరోవైపు కొందరు సక్సెస్‌ఫుల్ దర్శకులు కూడా హీరోగా మారాలని ప్రయత్నించి ఆశించిన ఫలితాలు అందుకోలేకపోయిన సందర్భాలున్నాయి. ఈ నేపథ్యంలో టాలీవుడ్‌లో వరుస హిట్లతో దూసుకెళ్తున్న దర్శకుడు అనిల్ రావిపూడి హీరోగా మారతారా? అన్న ప్రశ్న తరచూ సోషల్ మీడియాలో వినిపిస్తోంది. ఆయన స్టేజ్‌పై మాట్లాడే తీరు, కామెడీ టైమింగ్, మాస్ పల్స్ చూసి 'హీరో మెటీరియల్' అంటూ అభిమానులు కామెంట్స్ చేయడం కొత్త కాదు. అయితే ఈ విషయంపై అనిల్ రావిపూడి ఇచ్చిన సమాధానం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. హీరోగా సినిమా చేయొచ్చుకదా అని అడిగినప్పుడు అనిల్ రావిపూడి చాలా మెచ్యూర్డ్‌గా స్పందించారు. మనమొక క్రాఫ్ట్‌లో టాప్‌లో ఉన్నప్పుడు పక్కదారి పట్టించడానికి ఇలాంటి ప్రలోభాలు వస్తాయి. వాటికి లొంగితే ఇప్పటికే ఉన్న కెరీర్‌కే ప్రమాదం. అందుకే ఆ ట్రాప్‌లో నేను పడను. నాకు హీరోగా మారాలనే ఉద్దేశం ఏమాత్రం లేదు. డైరెక్షన్‌పైనే పూర్తి దృష్టి పెడతాను అని ఆయన స్పష్టంగా చెప్పినట్లు తెలుస్తుంది. టాలీవుడ్‌లో దర్శకుడు రాజమౌళి తర్వాత ఫెయిల్యూర్ లేని ట్రాక్ రికార్డ్ ఉన్న డైరెక్టర్‌గా అనిల్ రావిపూడికి మంచి పేరు ఉంది. ఆ రికార్డును కాపాడుకోవడమే తన ప్రధాన లక్ష్యమని, నటన వైపు వెళ్లి ఫోకస్ డైవర్ట్ చేయాలనే ఆలోచన తనకు లేదని ఆయన మరోసారి క్లారిటీ ఇచ్చారు. ప్రస్తుతం అనిల్ రావిపూడి పూర్తిగా మెగాస్టార్ చిరంజీవితో తెరకెక్కిస్తున్న 'మన శంకర వర ప్రసాద్ గారు' సినిమాపైనే దృష్టి పెట్టారు.

# రజనీతో కమల్ మూవీ డైరెక్టర్‌గా శిబి చక్రవర్తి



అగ్ర కథానాయకుడు రజనీకాంత్ 173వ చిత్రానికి సంబంధించి బిగ్ అప్‌డేట్ వచ్చింది. ప్రముఖ నటుడు కమల్ హాసన్ నిర్మాణ సారథ్యంలో రానున్న ఈ సినిమా దర్శకత్వ బాధ్యతలు చేపట్టే అవకాశం యువ డైరెక్టర్ శిబి చక్రవర్తికి లభించింది. ఈ విషయాన్ని అధికారికంగా వెల్లడిస్తూ రాజ్‌కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ శనివారం ఓ ఫొటోను షేర్ చేసింది. 'ప్రతి హీరోకు ఓ ఫ్యామిలీ ఉంటుంది' అని రాసుకొచ్చింది. కమల్ సొంత నిర్మాణసంస్థ రాజ్‌కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ పతాకంపై ఈ సినిమాను తెరకెక్కిస్తోన్న సంగతి తెలిసిందే. ఈ చిత్రానికి అనిరుధ్ స్వరాలు సమకూరుస్తున్నారు. 2027 సంక్రాంతికి ఈ మూవీని విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది.అంతకుముందు ఈ సినిమాకు సుందర్.సి దర్శకత్వం వహిస్తున్నట్లు ప్రకటన వెలువడింది. అయితే, అనుకోని కారణాల వల్ల దర్శకత్వ బాధ్యతల నుంచి సుందర్ వైదొలిగారు. దీంతో కొత్త డైరెక్టర్ ఎవరై ఉంటారా? అని ఆసక్తి నెలకొంది. ఈ క్రమంలోనే రజనీని డైరెక్ట్ చేసే అవకాశం శిబి చక్రవర్తికి లభించింది. ఈ యువ దర్శకుడు 2022లో తీసిన డాన్ తమిళ మూవీ బాక్సాఫీసు వద్ద మంచి విజయాన్ని అందుకుంది.




# విజయ్ సేతుపతి, అరవింద్ స్వామిల కాంబో గాంధీ టాక్స్ ..మూకీ డ్రామా

భారతీయ చలనచిత్ర తెరపై దశాబ్దాల తర్వాత మళ్ళీ ఒక అద్భుత ప్రయోగం ఆవిష్కృతం కాబోతోంది. అప్పట్లో కమల్ హాసన్ నటించిన 'పుష్పక విమానం' వంటి మూకీ సినిమా ప్రేక్షకులను ఏ విధంగా మంత్రముగ్ధులను చేసిందో మనందరికీ తెలిసిందే. మళ్ళీ ఇన్నేళ్ల తర్వాత, అదే స్థాయిలో భావోద్వేగాలను పండించడానికి 'గాంధీ టాక్స్' అనే మూకీ డ్రామా సిద్ధమైంది. విలక్షణ నటుడు విజయ్ సేతుపతి, అరవింద్ స్వామి ఈ చిత్రంలో ప్రధాన పాత్రలు పోషించబోతున్నారు. ఈ సినిమాలో మాటలు లేకపోయినా, కేవలం నటీనటుల హావభావాలు మరియు సంగీతంతోనే కథను ప్రేక్షకుల హృదయాలకు చేరువ చేసేలా ఈ చిత్రాన్ని రూపొందించబోతున్నారు.ప్రముఖ నిర్మాణ సంస్థ 'జీ స్టూడియోస్' ఈ చిత్రాన్ని గాంధీజీ వర్ధంతి సందర్భంగా జనవరి 30న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు ప్రకటించింది. ఇది మూకీ సినిమా అయినప్పటికీ.. తెలుగు, తమిళం, హిందీ, మరాఠీ మరియు మలయాళ భాషల్లో టైటిల్ కార్డులు, ప్రమోషన్లతో గ్రాండ్‌గా విడుదల కానుంది. విజయ్ సేతుపతి, అరవింద్ స్వామిలతో పాటు అందాల నటి అదితి రావు హైదరి, మరాఠీ నటుడు సిద్దార్థ్ జాదవ్ కీలక పాత్రల్లో నటించారు. మాటలు లేని ఈ సినిమాలో సంగీతమే ప్రాణం. అందుకే ఈ చిత్రానికి ఆస్కార్ విజేత, మ్యూజిక్ మాస్టో ఏఆర్ రెహమాన్ అద్భుతమైన స్వరాలను అందిస్తున్నాడు. కిషోర్ పి. బేలేకర్ దర్శకత్వం వహించిన ఈ చిత్రానికి ఉమేష్ కుమార్ బన్సల్, రాజేష్ కేజీవ్రాల్, మీరా చోప్రా, కిషోర్ పాండురంగ్ బేలేకర్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు.




# చైతన్యరావు దిల్ దియా మూవీ పోస్టర్ విడుదల

కీడా కోలా, ఘాటి సినిమాలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న యంగ్ హీరో చైతన్య రావు ప్రస్తుతం వరుస సినిమాలతో దూసుకుపోతున్నాడు. ఆయన కథానాయకుడిగా దర్శకుడు కె. క్రాంతి మాధవ్ కాంబినేషన్‌లో ఒక నూతన చిత్రం రూపొందుతోంది. ఈ సినిమాకు 'దిల్ దియా' అనే టైటిల్‌ను ఖరారు చేయగా, 'ఏ నేక్డ్ ట్రూత్' అనేది ట్యాగ్ లైన్. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను టాలీవుడ్ సెన్సేషనల్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా విడుదల చేశారు. ఈ పోస్టర్‌లో చైతన్య సోఫాలో నగ్నంగా కూర్చోవడం చాలా విభిన్నంగా అనిపిస్తుంది. ఈ సినిమా థీమ్‌ను ప్రతిబింబించేలా ఫస్ట్ లుక్ ఉండటంతో ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటుంది. చైతన్య రావు ఈ సినిమాలో గత చిత్రాల కంటే భిన్నమైన గెటప్‌లో కనిపిస్తుండటం విశేషం. శ్రీయాస్ చిత్రాస్, ఎ.పూర్ణ నాయుడు ప్రొడక్షన్ బ్యానర్స్‌పై పూర్ణ నాయుడు ఈ ప్రతిష్టాత్మక చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ శరవేగంగా జరుగుతోంది. క్రాంతి మాధవ్ మార్క్ ఎమోషన్స్, చైతన్య రావు నటన ఈ సినిమాకు ప్రధాన బలం కానున్నాయి. త్వరలోనే ఈ చిత్రానికి సంబంధించిన టీజర్ మరియు విడుదల తేదీని ప్రకటించే అవకాశం ఉంది.